REGD No. H 18

విడిప్రతి 0-25పై.

6-5-66 శుక్రవారం

విరోధిరైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 18

ముఖ్యమంత్రి ఆహ్వానంపై ప్రధాని ఆంధ్ర పర్యటన

ఆంధ్ర నాయకులు- అగ్రనాయకుల వైఖరి

బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీనుంది తిరిగి రాగానే జూన్ మానంలో మూడు రోజుల పాటు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిగారు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారని ప్రకటించారు.

అనలు ముఖ్యమంత్రి ఇంత హుటా హుటిగా ఢిల్లీ వెళ్లడంలో అంతర్యమేమిటా అని తలలు గోక్కుంటున్న రాజధానిరాజకీయ పరిశీలకులకు, ప్రధాని పర్యటన విషయమై అయన చేసిన ప్రకటన విన్న యాన్ని కలిగించింది.

ఏప్రిల్ 22 న ఢిల్లీ రావలసిందిగా భారత అంతరంగిక వ్యవహారాల మంత్రి నందాగారు ఇతర ముఖ్యమంత్రులతోపాటు బ్రహ్మానందరెడ్డిగారికికూడా హఠాత్తుగా పిలుపు పంపించారు. అంతేగాక అ రోజున కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ గారు హైదరాబాద్ వస్తున్నారు. అయినా ముఖ్యమంత్రి తమ అదిలాబాదు కార్యక్ర

మా హైదరాబాదు విలేఖరి

మాన్ని మానుకోలేదు. కాని తాము 25న ఢిల్లీ వెళ్తున్నామని ఏప్రిల్ 23న విలేఖరులకు తెలియజేశారు. ఎందుకాయని అలోచన ముగియక పూర్వమే ఢిల్లీనుంది తిరిగి వచ్చారు కూడా. రాగానే ఇతర ఢిల్లీర విషయాలతోపాటు ప్రధాని కార్యక్రమాన్ని కూడా వెల్లడించారు. ప్రధాన మంత్రులు అప్పుడప్పుడు ఈ రాష్ట్రానికే కాక ఇతర రాష్ట్రాల పర్యటన చేస్తూనే వుంటారు. అందులోవింతలేదు. కాని జూలైమానంలో ఇందిరాగాంధిగారు మన రాష్ట్రానికి వచ్చి నాగార్జునసాగర్‌కు ప్రారంభోత్సవంజేసి అక్కడ న్యర్గీయ నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రి గార్ల కంచువిగ్రహాలను ఆవిష్కరించవలసి వున్నది. ఇంతలో జూలైలోనే రావలసిన అవసరమేమిటో! (నాగార్జునసాగర్ కోసం అమె మళ్ళీవస్తారట.)

రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం ఇందుకు ఒక్కటే ఉద్దేశం కనిపిస్తుంది. నంజీవయ్యగారు, ఢిల్లీలో తాము ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షునికి నన్నిహితులమని, ఢిల్లాల్లో స్వయంగా పర్యటనలు ప్రారంభించారు. ఇంకా కొనసాగించనున్నారు.

ఇలాంటి స్థితిలో బ్రహ్మానందరెడ్డిగారు తమ నాయకత్వ ఉనికిని నిరూపించడానికి, గుర్తించబడడానికి ప్రధాని పర్యటన కార్యక్రమాన్నితలపెట్టవలసివచ్చింది.

ముఖ్యమంత్రి పిలుపుపై ప్రధానమంత్రి రాష్ట్రంలో పర్యటించినవ్వుడు కనీసం ఒక్కవిషయం స్పష్టమవుతుంది. ప్రస్తుత రాష్ట్రనాయకులైన నంజీవరెడ్డి, నంజీవయ్య, బ్రహ్మానందరెడ్డిగారలు రాష్ట్రవ్యవహారాలకు సంబంధించినంతవరకు ఏ ఒక్కరినీ తమ వ్యక్తిగత అభిమానులుగా వ్యవహరించాలని అగ్రనాయకులు భావించడంలేదు. లేదా ఎవరిని వ్యక్తిగతంగా అభిమానించాలా అన్న విషయమై వారింకా ఒక నిర్ణయానికి రాలేదు.

నంజీవరెడ్డిగారివల్ల వ్యక్తానికిగాని, కాంగ్రెస్ అధ్యక్షునికిగాని, అఖిల భారత

కడం ప్రాజెక్టు నీటి రాజకీయాలు

తులమన్న భావాన్ని రాష్ట్రకాంగ్రెస్ వాదుల్లో కలిగించారు. కామరాజ్‌గారిని ముఖ్యమంత్రికాని నంజీవరెడ్డికాని సంబర్కం, ప్రమేయంలేకుండా, ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొవచ్చి ప్రభావం ఇంకా ధృవపడేట్టు చేశారు. నంజీవరెడ్డిగారుకూడా ముఖ్యమంత్రి తమతో ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ వ్యవహారాంకు సంబంధించినంత వరకు ఎలాంటి అశ, అభిమానము లేవనడానికి సూచనలు చాలా కనిపిస్తున్నాయి. అలాగే నంజీవయ్యగారు వ్యక్తానికి, అశోక మెహతా, సుబ్రహ్మణ్యంగార్లవలే నన్నిహితులనికూడా నమ్మడానికి అవకాశాలు వున్నాయి. ఐనప్పటికీ ఆంధ్రప్రదేశ్ నాయకత్వం విషయంలో వీరవ్వుడే ఒక నిర్ణయానికి వచ్చారనడానికి ఆధారాలు కనిపించడంలేదు. ప్రైగా నంజీవయ్యగారు ఏలిస్తే కాంగ్రెసుఅధ్యక్షుడు రావడం, బ్రహ్మానందరెడ్డిగారు ఏలిస్తే వ్యక్తానమంత్రి రావడం చూస్తే, వీరందరిలో ఎవరు వచ్చే యెన్నికల్లో కాంగ్రెసుకు విజయాన్ని చేకూర్చగలరో పరిశీలించడమే వీరి ఉద్దేశ్యంగా తోస్తున్నది.

• • •

కడం ప్రాజెక్టు శీఘ్రవిషయమై సిటి పారుదల మంత్రి ''ఏ. ని.''కి, వ్యక్తిగత కాంగ్రెస్‌అధ్యక్షుడు తిమ్మారెడ్డిగారికీ మధ్య జరుగుతున్న వివాదం చూస్తే నదీజాలాల రంగంలోకూడా ముఠారాజకీయాలు ప్రవేశించాయని భావించవలసి వస్తున్నది.

అదిలాబాదు జిల్లాలలో ప్రవహించే కడంనది గోదావరికి ఉపనది. దీనిపైన నిర్మించబడిన ప్రాజెక్టుక్రింద 65,000 ఎకరాలు మొదటివంట, 20,000 ఎకరాలు రెండవ వంట సాగవుతాయని అం

—కొరవ 6 వ పేజీలో

ఫోన్ : 488.

బాలాజీ చిట్ ఫండ్ కంపెని (రిజిస్టర్డు)

ట్రంకురోడ్డు – నెల్లూరు (ఏ. పి.)

అములులో వున్న చీట్లు వివరము:-

నెలసరి చందా	నెలలు	చీటివిలువ	సభ్యులు
రూ. 20	50	రూ. 1000	50
రూ. 50	50	రూ. 2500	50
రూ. 100	50	రూ. 5000	50
రూ. 200	50	రూ. 10000	50

వేలం ప్రతి నెల 10-వ తేది కంపెని ఆఫీసులో నిర్ణీత కాలములో జరుగును.

కొద్దిచీట్లు మాత్రమే మిగిలి వున్నవి - త్వరపడుడు.

నిగూఢ రహస్యం!

మంత్రులమధ్య తిరుగా శాఖల పునర్విభజన?

(మా రహస్య భేది)

ఆంధ్ర మంత్రివర్గంలో తిరుగా శాఖల పునర్విభజన జరుగుతుందా? హృదయపు పాతాళంలో ఎక్కడో అతినిగూఢంగా మెదలిన, మెదలుతున్న ఈ విషయం ఎట్టనో మా చెవికి సోకింది. అయితే ఈ ఆలోచనలు ఇప్పటికివ్వుడే ఆచరణలో పెట్టబడకపోవచ్చు; రాగల నెలలో నంభవం రాగల రాజకీయ పరిణామాలమీద ఈ ఆలోచనలు క్రియారూపం ధరించడమో, ఆలోచనలుగానే అణగారి పోవడమో జరగవచ్చునని అనుభవజ్ఞులైన రాజకీయజ్ఞులు చెప్తున్నారు.

రెండు నంవత్సరాలనుండి వికాశాలేకుండా నామకార్థపు మంత్రిగా వుండిన శ్రీ పి వి. జి. రాజు, శ్రీ యం. ఆర్. అప్పారావుగారినుండి సాంస్కృతికశాఖ తీసి అవ్వగించబడింది. అప్పారావుగారికి వుచిత మైనది సాంస్కృతికశాఖ. వారి వ్యక్తిత్వం కాస్త ప్రతిబింబించేశాఖ అది. రాగల మార్పులకు ఈ మార్పు నాంది అని, సూచనప్రాయమని వూహించేవారు, వ్యాఖ్యానించేవారు శేషంలేదు.

శాఖలు మార్చుచేయడమంటే, అందులో అలోచనలోవున్నట్లు చెప్పబడుతున్న మార్పులు చేయడమంటే ఒక తుపాను నమమైన కల్లోలాన్ని ఎదుర్కొనుటకు సిద్ధపడవలసి వుంటుంది. అంతేకాక అన్న

—కొరవ 6 వ పేజీలో

చిన్నకార్యక్రమం వెనుక పెద్దరాజకీయాలు!

సంజీవరెడ్డిగారి నెల్లూరు కార్యక్రమం ఎందుకు రద్దయినట్లు?

(మా రాజకీయ పరిశీలకుడు)

మే 18 తేది శ్రీ నీలం నంజీవరెడ్డిగారు నెల్లూరు వస్తారని, నభలో వుపన్యసిస్తారని ఇటీవల పత్రికల్లో వచ్చింది. ఇప్పుడు వినబోతే వారి నెల్లూరు కార్యక్రమం రద్దయినట్లు; వారు తన జన్మదినమైన 19 తేదికి తిరువతికి నేరుగా పోతున్నట్లుతెలుస్తున్నది. నంజీవరెడ్డిగారికి నెల్లూరులో బహిరంగ నభేకాకుండా, వునాదిరాయివేసే కార్యక్రమంకూడా మరొకటి వుండినట్లు అంటుండినారు. దానికి నంజీవరెడ్డిగారితో పాటు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ బలరామరెడ్డి, శ్రీ పి సి, శ్రీ చెంచురామానాయుడు ఇత్యాదులంతా కూడా వస్తారని అనుకొంటుండినారు.

ముందుగా నిర్ణయమైపోయిన ఈకార్యక్రమం, ఇంత అకస్మాత్తుగా ఎందుకు రద్దయిందో తెలుసుకోలేకున్నాము. ఇది కారణాంతరాలవల్ల రద్దయిందా, లేక రాజకీయ కారణాలవల్ల ఇలా జరిగిందా అనేది కూడా తెలియడంలేదు.

—కొరవ 6 వ పేజీలో

రోజంతా పుత్సాహముగా వుండుటకు

ఆరోగ్యలేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు పుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచును మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, శూలకడుపు నొప్పి, కిళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

పతి యింట నుంచదగిన దివ్యౌషధము.

పెద్దడబ్బి రూ. 2-00. శ్యాంపిల్‌డబ్బి 0-50 పైసలు

అన్ని మందులషాపులలో దొరకును.

బాబిలాన్ ఫార్మశి, సుబేదారుపేట-నెల్లూరు

జమీన్‌రైతు

సంవత్సరం చందా ... రు. 12–00
6 మాసములకు ,, 7–00
అంకెకు తక్కువకాలమునకు పంపబడదు.

గుడివాడ సబు కోర్టులో

S. O. No. 119 of 1965.
E. P. No. 173 of 1965.

యీడ్పుగంటి లింగయ్య—డిక్రీహోల్డరు.
పోతూరి మృత్యుంజయరావు—జె. డెట్టర్.

కృష్ణా డి॥ గుడివాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పెదలింగాల శివారు సివయ్యపాలెం గ్రామములో వున్నటువంటిన్ని, జె. డెట్టరుకి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగినటువంటిన్ని ఈ డిక్రీదాకీక్రింద జప్తుకాబడి నటువంటిన్ని వేలము కావలసిన ఆస్తివివరము:-

R. S. నెం. 327/1 రు, యె 23–77 సెంట్లుకు హద్దులు:- [తూ] కురిపిరాల పొలిమేర [ద] వడిచెర్ల వెంకట్రామరెడ్డి వగైరా [ప] బందరు to తిరువూరు రోడ్డు పొలిమేర [ఉ] మురుగుకాల్వ. ఈ హద్దుల మధ్య యె 23–77 సెంట్లు వల్లంభూమి. డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 4754/- లు. యీలము వాయిదా 13–6–1966 తేదిన పై కోర్టువారి యెదుట వేలంవేయబడును.

— పెయ్యేటి భాస్కరరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

బందరు డిస్ట్రిక్టు మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

So. 213 of 64 E. P. 39 of 66.

మాటూరి సుబ్బారావు వగైరాలు
—డిక్రీహోల్డర్సు.
వడ్లమన్నాటి వెంకటచలం—జె. డెట్టర్.

ఈ నెంబరు జె. డెట్టర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా జప్తు అస్తిని 13–6–1966 తేది పగలు 11 గంటల లగాయతు పై కోర్టువారిచే బహిరంగముగ యీలము వేయబడును.

కృష్ణా డి॥ కవుతరం సబు రిజిస్ట్రారు వారి యిలాకా, వడ్లమన్నాడు శివారు కొండుపాలెం గ్రామంలోని ఆస్తివైనం:-

R. S. నెం. 528 రు, యె 3–45 లో 500 గజములు: [తూ] పామర్తి అంకాలు వగైరా [ద] మహమ్మదు సాహెబ్ వగైరాల స్థలం [ప] రాజవీధి [ఉ] వడ్లమన్నాటి శ్రీమన్నారాయణమూర్తిగారి కుమారుడు శ్రీరామచంద్రరావు – వాసుదేవ రావుల స్థలం. యీ హద్దులమధ్య 500 గజముల స్థలమున్ను, ఇందులోని నాలుగు నిట్టాళ్ల పాక, కల్పనహాయమున్ను.

ఇ. సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు. కోర్టువారికిమ్మతు రూ. 600/-

—చేగు వెంకటప్పయ్య—వకీలు,

నెర్వోటాల్

నరములు బలహీనత -
- రక్తపుపోటుకు

బంగారము, ముత్యములు మొదలగు విలువగల ద్రవ్యములచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, శక్తిని దేహదారుఢ్య మొసగును. నిద్రా, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లతీత, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్ల, చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మందికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీనితరువాత మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-16 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్
విజయవాడ

బ్రాంచిలు: కాపువీధి - నెల్లూరు.
- రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడుపేట.

జమీన్‌రైతు

శ్రీ పరాభవ వైశాఖ బహుళ విదియ ★ శుక్రవారం 6–5–1966

బంగారు కంట్రోలు

బంగారం కంట్రోలును రద్దుచేయడం మంచిదనే అభిప్రాయం, దానిని ప్రతిపాదించినవారిలో, దాని విషయంలో పట్టుదల వహించినవారిలోనే ప్రబలుతున్నది. శ్రీ కె. హనుమంతయ్యగారు చెప్పిన దానినిబట్టి బంగారం కంట్రోలు రద్దుకు కనీసం సవరణలకు మొరార్జీదేశాయ్ సైతం సుముఖుడనేది స్పష్టమవుతున్నది. పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులలో అధికసంఖ్యాకులు దీనిరద్దును కోరుతున్నారు.

ఆచరణ సాధ్యంకాని నిర్బంధాలన్నీ ఈ విధంగానే నిరుగారి పోతుంటాయి. మద్యనిషేధం ఒకటి విఫలమైంది. వరకట్నాల నిషేధం విఫలమైన వాటిలో మరొకటి. ఆచరణ సాధ్యంకాదని తెలిసి, విఫలమైనవని అనుభవ పూర్వకంగా తెలుసు కొని, వాటిని కొనసాగించుటకే పట్టుదల వహించడం విజ్ఞత కాదు, కేవలం మూర్ఖతే అవుతుంది. అత్మవంచకులవుతున్న పాలకులకు ఈ మూర్ఖత వినోదంగా వుండవచ్చుకాని; విపరీత దుష్పరిణామాలతో ప్రజలకుమాత్రం ప్రాణాంతకంగా పరిణమిస్తుంది.

బంగారంపై కంట్రోలును విధించడంలో ప్రభుత్వోద్దేశ్యం ఒక్కటీ నెరవేరలేదు. బంగారు దొంగతనంగా దిగుమతికావడం అరికట్టబడలేదు. ధర పెరిగిందేకాని,తగ్గలేదు బంగారంమీద ప్రజలకు మోజుపోలేదు. బంగారు కొనకపోవడంవల్ల ప్రజలవద్ద మిగులుతుందని భావించిన ధనం అభివృద్ధికార్యాల పెట్టుబడికి లభించలేదు. బంగారం బాండ్లలో ప్రభుత్వం ఆశించినంతగా ప్రజలు మదుపుపెట్టలేదు. యధేచ్ఛగా దొంగబంగారం దిగుమతి అవుతున్నది. పూర్వం నవర తొంభై-నూరు రూపాయలుండగా, ఇప్పుడు నూటపాతిక రూపాయలైంది. కంట్రోలువల్ల బంగారం కొనకుండా మానినవారులేరు, నగలు చేయించుకోకుండావున్నవారులేరు;పద్నాలుగు క్యారెట్ల బంగారంనగ చేయించుకున్నవారులేరు. ఏ దృష్టినుండిచూచినా, ఏ కోణంనుండిచూచినా బంగారం కంట్రోలు పూర్తిగా విఫలమైపోయింది. మద్యనిషేధంవలెనే ఇదీ నూటికి నూరుపాళ్ళు పరిహాసంపాలైంది.

ఈ కంట్రోలువల్ల కలిగిన లాభాలేమంటే– బంగారు వ్యాపారంవల్ల ప్రభుత్వానికి వచ్చే పన్నులు పోవడమేకాకుండా; ఆ నిబంధనలను అమలు జరుపుటలో అధిక వ్యయప్రయాసలకు లోనుగావలసి వచ్చింది. ప్రజల బాధవుకు, పరపతికి అస్కారంలేకుండా పోయింది. బంగారం ధరలో 'బ్లాక్ మార్కెట్' ప్రవేశించింది. ఈ కంట్రోలు అమలుబాధ్యత అప్పగించబడిన అధికార్లను అవినీతి పాల్జేసింది. స్వర్ణకారులను ఇబ్బంది పెట్టింది. వారి పునరావాసంపేరుతో కోట్లు వ్యయమైంది. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వము, కాంగ్రెస్ అపఖ్యాతిపాలైనవి, ప్రజల వ్యతిరేకతకు గురియైనవి.

లాభంలేకపోగా, ఇన్ని దుష్ఫలితాలకు దారితీసిన ఈబంగారం కంట్రోలు విషయంలో మూడేళ్ల తర్వాతైనా పునఃపరిశీలన ప్రారంభం కావడం సంతోషించదగిన విషయం. ఇప్పటికైనా దీన్ని రద్దుజేసి బంగారం విషయంలోనైనా 'దొంగ బ్రతుకు' బ్రతికే దౌర్భాగ్యస్థితిలేకుండా చేయగలరని ఆశిస్తాము. వాస్తవిక విధానాలతో పరిపాలన నెరవుతున్న ప్రధాని శ్రీమతి ఇందిరమ్మ దీనిని ప్రతిష్టా సమస్యగా కాకుండా, ప్రజాభీష్టమైన విషయంగా పరిగణించి, సముచిత నిర్ణయం తీసుకోగలదని విశ్వసిస్తాము.

—

జిల్లాలో మంచినీటి సమస్య

తిండికి, పనికేగాక; మంచినీటికిసైతం ఎల్లప్పుడు దురవస్థలపాలు గావడం నెల్లూరు జిల్లా మెట్టతాలూకాల ప్రజల దురదృష్టం. డెల్టాఅని పేరేకాని, 13 తాలూకాలలో దాదాపు 12 తాలూకాలు రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు ఏమాత్రం తీసిపోని దుర్భరస్థితికి లోనైనవి. ఒక విధంగా రాయలసీమకంటే వెనుకబడినవి. అయినా, వెనుకబడిన తాలూకాలంటే, క్షామనివారణ చర్యలంటే, శిస్తు మినహాయింపులంటే, బకాయీల వసూళ్ల నిలుపుదలంటే రాయలసీమ పరిగణన కొస్తుందికాని, నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతాలు లెక్కకు రావడంలేదు.

ఈసంవత్సరమూ పంటలు తగ్గిపోయాయి. దావులు లేకపోయినా, ఆకలి ఆక్రందనలుమాత్రం తప్పలేదు. ఆహారపదార్థాలకు సంబంధించి మెట్టతాలూకాలలో కొరతవున్నా, డెల్టా ప్రాంతాలనుండైనా సరఫరాలయి, వడిపైనలు అధికధరకైనా తిండిగింజలు దొరికే అవకాశమున్నది కాని; నీటికరవు తీరుటకు మార్గమేలేదు. మనుషులు, పశువులు గొంతెండి నీటికి కటకటలాడిపోయారు. పల్లెలు, పల్లె ప్రజలు బాధపడడమేకాదు; కావలి, కందుకూరు,కనిగిరివంటిపట్టణాలుకూడా నీటికరవుతో అల్లాడినవి.ఈసంవత్సరమే కాదు, ప్రతిసంవత్సరమూ ఇదే పరిస్థితి. ఈ సంవత్సరం మొదట కొంత సతమతమైనా, ఈ వారంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి త్రాగునీటికైనా కొరతలేకుండా పోయివుంటుంది. ఈ సంవత్సరం ప్రశ్న కాదు; ఈ ప్రాంతాలు, ఈ పట్టణాలు నీటికరవునుండి శాశ్వతంగా విముక్తి పొందుటకు అవసరమైనచర్యలు గైకొనడం అవసరం.

కావలి, కందుకూరు, కనిగిరి పట్టణాలకు మంచినీటి పథకాల ప్రయత్నం వున్నది. ఇందులో కనిగిరి పథకానికి యిటీవల పునాదిరాయికూడా పడింది. మంచినీటి సౌకర్యం పొందడంకోసం, కావలి మునిసిపాలిటీ ప్రతిపాదనను వాయిదా వేసుకున్నది. కావలికి అనుకొనివున్న ముసునూరు వగైరాలతోకలిసి సమగ్ర మంచినీటిపథకానికి పునఃపరిశీలనజరుగుతున్నది. కందుకూరు పథకం సాంకేతిక అనుమతికొరకు ఎదురుచూస్తున్నది. ఈ మూడు పథకాలూ ఈనాడు కాకపోయినా, ఏనాడైనా అమలుజరిగి తీరుతవి. అట్లని, వుపేక్షవహిస్తే, వెనుకబడిపోవచ్చు. అందువల్ల నిరంతర అందోళన, ప్రయత్నము అవసరం.

ఈ మంచినీటి పథకాలలోకూడా రాజకీయాలు ప్రవేశించాయా అనిపిస్తున్నది. ఆమధ్య కందుకూరు వుపన్యాసాలు విన్నా, తర్వాత కొందరిలో నాటుకొనివున్న అపోహలు తెలుసుకున్నా ఈ అనుమానం ధ్రువపడుతుంది. అమలుదశకు వచ్చిన కందుకూరు పథకాన్ని శ్రీ చెంచురామానాయుడుగారు వెనుకకు నెట్టారనే దురభిప్రాయం కొందరిలో కలిగింది, కొంతవరకు వ్యాపింపజేయబడింది. ఈ విషయాన్నిగూర్చి మేము విచారించగా ఇదంతా నిరాధారమనితెలిసింది. పునాదిరాయిపడిన కనిగిరి పథకానికికూడా ప్రభుత్వంనుండి సమగ్ర అనుమతి లభించలేదని తెలిసింది. ఈ పథకాలు సాధ్యమైనంత త్వరలో అమలు జరుగుటకు గట్టికృషి జరుగుతున్నదేకాని, వీటికి వ్యతిరేక ప్రయత్నం లేదనేది ధృవపడింది.రాజకీయ కారణాలతోకాని, వ్యక్తిగత ద్వేషాలతోకాని దుష్ప్రచారలకు పూనుకోవడం ఆ కార్యక్రమాలకు విఘాతం కల్గించడమేనని హెచ్చరిస్తున్నాము. ఈ పథకాల అమలుకు, క్రొత్త పథకాలసంపాదనకు అన్నివర్గాలనుండి, అందరినుండి సాధ్యమైనంత సహకార, ఏకీభావసాధనకు ప్రయత్నం జరగాలెకాని; వున్నఅవకాశాలను బలహీనపరచుకోకూడదు, జారవిడుచుకో కూడదు; పునాదిరాళ్ళను 'సమాధిరాళ్ళ' చేసుకోకూడదు.

రాష్ట్రంలో ఏ మంత్రివర్గం ఏర్పడినా నెల్లూరు జిల్లాకు సాధ్యమైనంతవరకు ప్రతినిధ్యం వుంటున్నది. ఇదివరలో ఒక్కరు మంత్రిగావుండేది, యిప్పుడు ఆ అవకాశం ఇరువురికి లభించింది. ఈ అపూర్వావకాశం జిల్లాకు అదృష్టదాయకంగా పరిణమించినప్పుడే అందరమూ సంతోషించదగి వుంటుంది. ఏకంగా కృషిచేయలేకపోతే, విడివిడిగానైనా జిల్లా అభివృద్ధికి యిరువర్గాలవారు తమ పాలు బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించడం వుచితం. మెట్టతాలూకాల అభివృద్ధి విషయంలో, యితర ప్రజా కార్యక్రమాల విషయంలో, ముఖ్యంగా నీటిపథకాల విషయంలో వీరు భిన్నవర్గాలుగానైనా ఏకలక్ష్యంతో పనిచేయగలరని ఆశిస్తాము.

—

ఈవారాలం వీక్షణాలు

కాష్మెంట్ ఒప్పందం జరిగి నెలలు గడుస్తున్నా పాకిస్తాన్ యుద్ధంమూలంగా ఇండియా–పాకిస్తానమధ్య పూర్తిగా తెల్ల తిన్న టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు యింతవరకు పునరుద్ధరింపబడలేదని కేంద్రమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాగారే లోకసభలో తెలియజేశారు. అక్కడకు టెలిగ్రాములు యిప్పుడు పోస్టులోనే పంపబడుతున్నారుయని ఆయన చెప్పారు. తాష్కెంట్ యేమిసాధించినట్టు? మన ఆక్రమణలోవుండిన వందలాది మైళ్ళ కీలకస్థావరాలనుండి మనసైనికులు ఖాళీచేసి వెనక్కు మళ్ళేటట్టుమాత్రం పాకిస్తాన్ సాధించుకోకల్గింది. అంతే. అంతకుమించిమాత్రం మరేమిజరగలేదు. ఈ టెలికమ్యూనికేషన్ల పునరుద్ధరణకై మనం పదేపదే కోరుతున్నప్పటికీ పాకిస్తాన్నుండి ప్రత్యుత్తరమే లేదట. 'తాష్కెంట్ స్పిరిట్'కు కాలదోషం పట్టినట్లేనామరి?

· · ·

లెఫ్టికమ్యూనిస్టు ప్రధాన నాయకులు ఇంతకాలం డిటెన్యూలుగా వుండినవారంతా విడుదలయ్యారు. విడుదలైన వెంటనే శ్రీ నంబూద్రిపాద్ – తమపార్టీ వైఖరి ఏమీ మారలేదు పొమ్మన్నాడు. అంటే తమ పెకింగ్ అనుకూల ఆ మతర ధోరణిలో యేమీ మార్పు లేదనే వాటిని అర్థం? అంతేకాదు, రైట్‌కమ్యూనిస్టులతో రాజీకి తాము సిద్ధంగాలేనట్లుకూడా తెలియజేశారు. బాగుంది ధోరణి!

· · ·

ఇన్నాళ్లదాక నాగభూమి శాంతిసాధన సంఘం సభ్యుడుగా చెలామణి అవుతూ వచ్చిన రెవరెండ్ మైకేల్ స్కాట్‌ను భారతదేశంనుండి బహిష్కరించాం పొమ్మన్నాడు విదేశాంగమంత్రి శ్రీ దినేశ్‌సింగ్. ఇన్నాళ్లకు మంచిపనే చేశారు. నిజానికి కేంద్రప్రభుత్వం యేర్పరచిన సంస్థకాదు యీ నాగా శాంతిసంఘం అనేది. నాగా క్రిస్టియన్ బాప్టిస్టు మతసంఘం వారి ప్రోద్బలంతో పుట్టుకొచ్చిన విచిత్రమైన సంస్థ యిది. అప్పటినుండి నాగసమస్య విషయమై రాజీలని, సంప్రదింపులని, షరతులని, నాగవిద్రోహ నాయకులతో మంతనాలని ఏదోకొంత తీర్థతతంగాన్ని, తంతాంగాన్ని నెరపింది. కడకు యేమీ చేయలేకపోయింది, సాధించలేకపోయింది. శ్రీ జయప్రకాశ్‌నారాయణ దాని సభ్యుడుగా ఎప్పుడో రాజీనామాచేశాడు. ఇప్పుడు స్కాట్ బహిష్కరింపబడ్డాడు. దీంతో నాగవిద్రోహులతో ప్రభుత్వానికున్న 'లంకె' పూడిపోయింది. అంటే మళ్ళీ మొదటి కొచ్చామన్నమాట. నాగసమస్య అప్పుడెక్కడుందో యిప్పుడూ అక్కడేవుంది. పైగా మరికొంత వుధృతమైంది. ప్రభుత్వం యిక యేమిచేయనున్నదో చూడాలి.

· · ·

పరిశ్రమల అంచనాల కమిటీ లోక్‌సభకు సమర్పించిన నివేదిక వొక భయంకరమైన సత్యాన్ని బయటపెట్టింది.ఇప్పుడు దేశంలో 1 కోటి 20 లక్షల మంది నిరుద్యోగులున్నారట. ఇంకో దశాబ్దానికి యీ నిరుద్యోగుసంఖ్య 5 కోట్ల 30 లక్షలకు పెరిగికూర్చుంటుందట.గ్రామీణప్రాంతాల్లో యీ నిరుద్యోగులసంఖ్య రామరామ జాస్తవుతున్నదట. దేశం గుండెమీదనే కుంపటి అన్నమాట!

· · ·

భూటాన్, సిక్కింలతో మన సంబంధాలు మన ప్రభుత్వానికి మరో సవాలుగా తయారవుతున్నాయి. మొన్న భూటాన్ రాజు మన నాయకులతో చర్చలుజరిపి

—తరువాత 10 వ పేజిలో

60 యేండ్లకు పైగా

ప్రఖ్యాత ఔషధము

జమ్మివారి లివర్‌క్యూర్

బిడ్డల యొక్క లివర్ మరియు, స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

గమనింపు:- ప్రతినెల 6-వ తారీఖున మా డాక్టరుగారు ఉదయం 9—12 గంటలవరకు
అజంతా హోటల్
ట్రంకురోడ్డు—నెల్లూరులో
పిల్లలను పరీక్షచేసి సలహా నిచ్చెదరు.



అమెరికావాళ్లు ⊕⊕⊕

ప్రధానికిచ్చిన ఆదరణకు— ప్లానింగ్ మంత్రికివేసే సవాళ్లకు పొందిక వున్నదా?



అమెరికాలో అశోకమెహత పరీక్ష వ్రాశాలందుకొన్నాడు. జవాబులు వ్రాసి యిస్తూ వున్నాడు.

అమెరికా ప్రజాస్వామ్యం విచిత్రమైనది. భారత్ – పాక్ సీమల పట్ల దేశంలోగల వివిధాభిప్రాయాలను గమనించి, పరిశీలనచేసి, ఆ సీమలకు ప్రభుత్వం సాయంచేస్తున్నదని అమెరికన్లు భావించవలెను. అందుకై నలభైపర్యంతం ఎడతెగని పరిశీలన జరుగుతుంది.

తాష్కెంట్ స్పిరిట్ అమెరికన్లను ఆవరించింది. పాక్ – భారత సీమలు కలిసి కొన్ని పథకాలు నడుపుకోరాదా? అని అడిగినారు. కలిసివస్తే కాదనేవారెవరు? తాష్కెంట్ వంటి నగరం అమెరికాలో వుంటే చూడరాదండీ, ఉభయరాజ్య నాయకులు కలిసి చర్చించుకోడానికి?–' అని కూడా అశోకమెహత అన్నాడట.

మునుపు అమెరికా మనకిచ్చేటందుకు— ఫలానా ప్రాజెక్టులకోసమని—వాగ్దానించిన సొమ్ము దరిమిలా న హాయమయింది. మంత్రంవేసి మళ్ళీ దానిని తెమ్మని మన ప్రతినిధి కోరినాడు. 'అహోలి మీకేల? ఇకమీద కావలసినదేదో చెప్పండి.' అని సమాధానం వచ్చింది.

ఆ జవాబుకు రెండర్థాలు. గతంగతః అని ఒకఅర్థం. రెండవది, కావలసినదేదో కొత్తగా చర్చించుకుంటే, ఇందులో ఆ పాతదీ ఇంకోమార్గాన చేరివుంటుందని అర్థం. కాని మనబాధ ఏమిటంటే పాత ప్రతిపాదనలమూలాన అనేక ప్రాజెక్టులకు మన తయారీ పూర్తయింది. నడుమ, పేచీవస్తే, గందరగోళమవుతుంది.

డాన్రుజ మనకు ఎంతయినా సాయమిస్తాడటగాని, అమెరికా పార్లమెంట్ (కాంగ్రెస్ అంటారు ఆదేశంలో) ఒక్కసారిగా ఎక్కువసాయం దొర్లించడానికి ఒప్పుకోదట.

మొత్తాన మన ప్రధాని కిచ్చిన ఆదరణకూ, మన ప్లానింగ్ మంత్రికి వేసే సవాళ్ళకూ పొందికవున్నదా లేదా అనే సంశయం కలుగుతున్నది. రష్యన్లవలెనే అమెరికన్లూ మనం పాక్‌సీమకంటె బలవంతులమై ఇతరరాజ్యాలతో ప్రమేయం లేని స్వేచ్ఛననుభవించడం యిష్టపడడంలేదు.

ఐనప్పటికీ రష్యన్ల ప్రచారానికి అవకాశం లేకుండా ఇండియాకు పుష్కలంగా సాయపడినట్లుండవలెననే ఆకాంక్ష అమెరికా పర్యటనలో ఇందిరాగాంధి పల్కిన పలుకులు అమెరికన్ల చెవులలో గింగురుమంటూనేవుంటవి: "ఇండియాకు అందిన మొత్తం సహాయంలో అమెరికా భాగం చాల ఎక్కువ. కాని ఆయాదేశాల సగటు వ్యక్తిగతమైన అందనాచేసిచూస్తే, అమెరికా పేరు పట్టికలో అడుగున వుంటుంది."

అమెరికాచేసినసాయానికి వందన సమర్పణచేసి, ఆమె పై ముక్కలన్నది.

అందువలన అమెరికా మనకి సమయంలో సాయానికి రాకుంటే అది తనకే నష్టం.

పాక్‌వారిని తృప్తిపరచడంకోసం మన రక్షణవ్యయమెంత? అని అమెరికన్లడిగినారు. చైనా ఉపద్రవంకోసం ఖర్చెక్కువ చేయకతప్పదని అశోకమెహత జవాబు చెప్పినాడు. చాలజాగ్రత్తగా చెప్పినాడు. ఆదేసమయంలో ఢిల్లీలో పార్లమెంటులో ధోరణిని అమెరికన్లు గమనించివుంటే ఆ సవాల్–జవాబుల అవసరం వుండేదికాదు.

మనకొకటి పక్కలో బల్లెం. రెండవది పరమశత్రువు. బల్లెంపేరు పాకిస్తాన్. శత్రువుపేరు చైనా. ఈ శత్రువులకు ఆయుధసాయం చేసేవారు మన శత్రుకోటిలో చేరెదరు. అందువలన, రష్యాగాని అమెరికాగాని పాకిస్తాన్‌మీద లేనిపోని అభిమానం చూపినయెడల వారికే అది ప్రమాదకరం.

స్వయంశక్తి భారతావనికి ఎప్పటికైనా యోగ్యమైనది. ఏలిది, ఉద్ధరిస్తాంఠమ్మంటే సరేనని ఒక trial (యత్నంచేసి)చూస్తున్నాము.

ఓ అమెరికా! ఓ రష్యా! మీయుక్తులు మాకు తెలియవని భావించకండి. మీరొకందుకుయిస్తే మేమొకందుకు తీసుకుంటామని మరువకండి. కానీయండి ఈ బేరసారాలు మెల్లో ఎన్నాళ్లు సాగుతవో?

పాక్ ఆక్రమణంద్వారా మీరుభయులు మాకూ, ప్రపంచానికి మంచిపాఠం నేర్పినారు. మీరు పైకి పొక్కంటే అదరాలినూ నాలకు మీ అంతర్యాలకు భేదంవున్నదని భారతదేశంలో పసిపిల్లవాడికైతం తెలిసిపోయింది.

అమెరికన్లు అడిగినవి నాలుగుఅంశాలు:
1) మన ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలను

—తరువాత 8 వ పేజీలో

లోకసంచారి

* ఇండోనీషియా అలీనంగా వుంటుందో లేదోకాని, అల్లకల్లోలం పోలేదు!
* వియత్నాం ఒక కాంగో కాదుగదా, మరొక స్పెయిన్‌కాగల అవకాశం
* తాష్కెంట్‌వంటి నగరం అమెరికాలో కూడా ఒకటున్నదేమో చూడండేమి!
* రొడీషియా – బ్రిటన్ రాజీ

ఢాం.. ఢాం... డేకభ్రమ్మరి


★ 'రష్యన్లకు'ప్రధాని చక్కనిసమాధానం
★ పాకిస్తాన్: న్యూయార్క్‌టైమ్స్‌వ్యాఖ్య-మేల్కొనలేకపోతున్న అమెరికా
★ కామరాజ్ ప్రసంగాల ధోరణి

మనదేశంలోని 'అమెరికన్లు', 'రష్యన్లు' ఎంతటి గడబిడరాయుళ్ళుగా తయారైనారో చదువరులెరుగుదురు. మన ప్రధానిని తామే ఎన్నుకున్నట్లు 'రష్యన్లు' భావించారు. ఆమెతో పోటీచేసిన వ్యక్తికి ఎవరెవరు ఓటిచ్చారో బహిరంగ పరచవలసిందని ఈ 'రష్యన్ల' నాయకుడు కోరివుండెను. తనవారికి దేశంలో రాజ్యం రాకముందే యింతధాటిని చూపించే ఈవ్యక్తి అధికారంలో ఎంతటి నియంత అవుతాడో గదా అని పలువురు ప్రాజ్ఞులు వ్యాఖ్యానించడంకూడా జరిగింది.

ఎన్నిక జరిగిన తర్వాత జయింపొందిన తమ అభ్యర్థి తాముచూపిన బాటలో నడుస్తుందని ఆశించి ఆ ధోరణిలో సూచనలనేకం వెల్వడినవి. కాని, సహజంగా స్వతంత్రమైన పోకడగల మన ప్రధాని వాటిని లక్ష్యపెట్టలేదు. నర్లీయ శాస్త్రివలె వర్తించింది. ఎర్రటి ప్రతినిధులు తమ ఆందోళనను, ఆవేదనను వ్యక్తపరచినారు.

ఏప్రెల్ 24 న ప్రజలకొక రేడియో ప్రసంగంలో మన ప్రధాని ఆట్టి ఆందోళన, ఆవేదనలెండే 'రష్యన్లకు' చక్కని సమాధానమిచ్చింది: "ప్రభుత్వ నిర్ణయాలు కొన్ని దారితప్పినవని కొందరంటున్నారు. అది నిజంకాదు. సోషలిజం-డెమోక్రసీలను అవలంబించే సమాజమే మనలక్ష్యం. ఐతే ఒక ఏదివాదానికి మనం కట్టుబడివుండడం లేదు. భారతీయుల అవసరాలను, ఆశయాలను దృష్టిలో వుంచుకొని మన సోషలిజం నడుస్తుంది. సోషలిజం గ్రంథస్థమైన వదరాలం కాదండీ! అది ఘనమైన వాగ్దానాల సంచయంకాదు. మన చేతలవల్ల మన సంగతి వెల్లడికాగలదు. ఒకరంగానకాదు— అన్ని రంగాలలో మొత్తాన మనంచేసిన

—తరువాత 8 వ పేజీలో



* ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నాటికి పన్ను లేకుండా 4 శాతం చొప్పున వడ్డీ పెరుగుతుంది.
* వ్యక్తిగత ఖాతాలో రూ 25,000/-ల మేరకూ, జాయింటు ఖాతాలో రూ 50,000/-ల మేరకూ డిపాజిట్లు స్వీకరించబడుతాయి.
* ఎన్నిసార్లు అయినా డబ్బు వాపసు తీసుకోవచ్చు. ఎంత డబ్బు అయినా వాపసు తీసుకోవచ్చు.
* చిన్న వయస్కులు కూడా ఖాతా తెరవవచ్చు.
* ఖాతా తెరవాలంటె రూ 2/-లు మాత్రమే చాలు.
* నిరక్షరాస్యులైన వ్యక్తి అక్షరాస్యులైన ఏజెంటు ద్వారా లావాదేవీలు కొనసాగించవచ్చు.
* హోదాగల బంధువు లెవరు ఇచ్చిన దైయితే సెక్యూరిటీగా కట్టిన డబ్బుపైన వడ్డీ లభిస్తుంది.
* నామినేషన్ సౌకర్యాలు వున్నాయి.
* వారసత్వం సర్టిఫికేటుతో నిమిత్తం లేకుండా రూ5,000/-ల మేరకుగల క్లెయిములు నిర్ణయించబడుతాయి.
* 48000 ఆఫీసులద్వారా మీకు సహకార సహాయాలు లభిస్తాయి.

పోస్టు ఆఫీసు సేవింగ్సు బ్యాంకులో డబ్బువేస్తే మీకు కలిగే లాభాలు

1966 మార్చి 31వ తేదీతో ఆఖరయిన సంవత్సరానికి వడ్డీ మొత్తం చేర్చడానికి మీ పోస్టు ఆఫీసులో ఇవ్వడు మీ పాసు బుక్‌ను ఇవ్వండి.

జాతీయ సేవింగ్సు సంస్థ

DA-66/85

చంద్రభవన్

నెల్లూరు



31 సం॥ములుగా నెల్లూరులో అందరి మన్నన పొందుతూ యున్న నిలకడగల

కాఫీ భోజన హోటల్

నెల్లూరు మునిసిపాలిటీ

నోటిఫికేషన్

No-1-77-61-P.H. (T&N) Vol II

డైరెక్టరు జనరల్ హెల్తుసర్వీసు న్యూఢిల్లీ వారి ఉత్తర్వుమేరకు అంటి అడల్టరేషన్ ఆవ్ ఫుడ్సు కార్పరేషనువారు నిర్ణయించిన నిర్ణయప్రకారము కల్తీలు యెక్కువగా భూమినుండిపడు ఆహారపదార్థములలోనే జరుగుచున్నట్లు పరీక్షలవలన నిర్ధారణముగా తేలినది. కాబట్టి ఆహారపదార్థములు కొనుగోలుచేయువారు భూమిలో పండు ఆహార పదార్థములు కొనునప్పుడు తగు జాగ్రత్తగా నుండవలసినదిగా కోరడమైనది.

—యం. గౌరీశంకరరావు, మునిసిపల్ హెల్తు ఆఫీసరు. నెల్లూరు ఫుడ్ అథారిటీ.

గుడివాడ ప్రిన్సిపల్ మునసఫ్ మేజస్ట్రేటు కోర్టులో

S.C. 201 of 64. E.P. 28 of 66.

పుణుకొల్లు వెంకటాంజనేయులు —డిక్రీహోల్డరు-వాది.

గంటి వెంకటరత్నం —జడ్జిమెంటు డెట్టర్-ప్రతివాది.

జడ్జిమెంటు డెటరు తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 13-6-66 తేదిన పగలు 12 గంటల లగాయతు వేలము వేయబడును. గనుక కావలసినవారు పాడుకొనవలెను.

షెడ్యూలు:-

కృష్ణా డి. గుడివాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, శిపూడి గ్రామంలో:-

R. S. నెం. 58 రు, య 5-68 సెంట్లు.

,, నెం. 60/1 రు, య 8-42 సెంట్లు

—కుల్లు:- య 14-10 సెంట్లు

ఒకేప్లాటుగా వున్నందున నదరుభూమిలో తూర్పువైపు య 1-41 ట్లకు హద్దులు:- [తూ] కొంక [ద] పొంగులేటి వెంకట సుబ్బయ్య [ప] తూమాటి బుల్లెమ్మ [వు] బొబ్బా దొరయ్య. యీ హద్దుల మధ్య య 1-41 ట్లు మాగాణిభూమి. గుడ్లవల్లేరు సహకార భూమితనఖా బ్యాంకుకు 14-9-60 తేదీగల తనఖాదస్తావేజుక్రింద బాకీ సుమారు రూ. 1150/- లకు లోబడి వేలము జరుగును. తనఖాకు లోబడి వాది (డి. హో.) కిమ్మతు రూ. 1600/- కోర్టు అమీనా కిమ్మతు రూ. 2000/- ప్రతివాది (జె. డెట్టరు) కిమ్మతు ఇవ్వలేదు.

—గాదె గౌరీపతిరావు. డిక్రీహోల్డరు అడ్వకేటు.

కుష్ఠు-బొల్లి

సర్వమేహవ్యాధులకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)

H O

గోపాలపురం - తూ. గో. జిల్లా.

బ్రాంచి:

ట్రంకురోడ్డు—నెల్లూరు.

వేలుమొదలియార్ సత్రం పాపువక్కన

జనవాణి

ఏమి బాగాలేదు!

ఇటీవల శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు నాగార్జునసాగరానికి పోయినప్పుడు జిల్లా రాజకీయాలనుగూర్చి పత్రికావిలేఖరులు ప్రశ్నించగా ఏమను బ్రతికి నా వెయ్యి, చచ్చినావెయ్యి అని తన బలాన్నిగూర్చి వారు చెప్పినట్లు 'ఆంధ్రజ్యోతి' పత్రికలో ప్రకటించబడింది. శ్రీ సుబ్బారెడ్డిగారి వ్యక్తిత్వము, బలము జగద్విదితము. వారి బలాన్నిగూర్చి ఇంకెవరైనా చెప్పివుంటే సమంజసంగా, సముచితంగావుండేదికాని, తన్నుగూర్చి తానేచెప్పుకోడం ఏమిబాగ లేదనిపించింది. నాతో మీరు ఏకీభవిస్తారో లేదోకాని, నా అభిప్రాయం మాత్రం ఇది.

ఇంకో చిన్నవిషయం. ఆ పత్రికావిలేఖరులే రాపూరులో కాకుండా నెల్లూరులో పోటీచేస్తారా అని ప్రశ్నిస్తే, తాను రాష్ట్రంలో ఎక్కడైనా పోటీచేయగలనని చెప్పినట్లుకూడా ఆ పత్రికలో వచ్చింది. సుబ్బారెడ్డిగారు తన ఈ ప్రకటనకు ఒక మినహాయింపు సూచించివుంటే బాగుండేది. 'నెల్లూరులోతప్ప ఇంకెక్కడైనా పోటీచేస్తాను' అనివుంటే సరిపోయివుండేది.

—కె. ఎస్. ఆర్.

* * *

వనితా వేదిక

దమయంతీదేవిగారి వ్యాసం (15-4-66 జమీన్ రైతు)మీద 22 తేది పత్రికలో ఒక పాఠకురాలుచేసిన ఆక్షేపణ పెద్ద వివాదాంశమైంది. దమయంతీదేవిగారి రచనలను సమర్థిస్తూ మద్రాసు, కాకినాడ, కలిచేడు, ఇందుకూరుపేట వగైరా చోట్లనుండి ఉత్తరాలు వచ్చినవి. వాటినంతా ప్రకటించడం సాధ్యముకాదు, అనవసరమూ అని మా అభిప్రాయము. ఈ వివాదాన్ని ఇంతటితో ముగింపు జేస్తున్నాము.

—సం. జ. రై.

* * *

ఇంత ఆలస్యమా?

కందుకూరు తాలూకా కలికవాయి బిట్రగుంట గ్రామంలో రెండవ రైల్వేలైను ఏర్పాటుచేయుటకు 1958 లో స్వాధీనం చేసుకొన్న భూములకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించకపోవడం అన్యాయం. రైతులకు భూములూ పొయ్యాయి; డబ్బూ రాలేదు. ఎవరికి ఎన్నిసార్లు మొరపెట్టుకొన్నా వ్యర్థప్రయాసతప్ప, ఫలితం శూన్యమైంది. కలెక్టరుగారు ఇప్పటికైనా రైతులకు రావలసిన పరిహారం ఇప్పించాలని ప్రార్థిస్తున్నాము.

—సి. నరసింహారావు అడ్వొకేటు

* * *

కార్పొరేషన్ బియ్యం

ఫుడ్ కార్పొరేషనువారు తమ గోడవునులోని బియ్యానికి ఎలుకలుపురుగుల నివారణకు మందులుచల్లి,వాటినిచిల్లరఅమ్మకానికి విడుదల చేయడంవల్ల, కొనుగోలుదార్లు అనహ్యించుకొంటున్నారు. ఇదిగాక కార్పొరేషనువారు తూకంవేసిఇస్తే, అవి అమ్మేటప్పుడు తగ్గిపోతున్నవి. ఈ విధంగా చిల్లర వ్యాపారులు నష్టపడిపోతున్నారు. కార్పొరేషనుధర క్వింటాలు రూ85-32లు; గోతం ఒకీకు రూ 1-40. ఇదికూడా చాల ఎక్కువ. కార్పొరేషనువారి ఈ అవకతవకలు అందరికీ తెలిసినదే. కాని మరొకసారి అందరిదృష్టికితెస్తే, ఈలోపాలు సవరింపబడగలవేమోననే ఆశతో మళ్లీ వ్రాస్తున్నాను.

—'ఒక పౌరుడు'

* * *

గ్రంథాలయం దుస్థితి

నార్తురాజుపాళెంలో గ్రంథాలయం పెట్టి చాలేళ్లయింది. కాని అది ఇటీవల సరైన స్థితిలో వుండుటలేదు. రోజుకు ఒకగంట కూడా తెరచివుంచబడడంలేదు. పత్రికలు కూడా లభ్యంకావడంలేదు. నిర్వాహకుణ్ణి అడిగితే తనపద్ధతి ఇంతేనంటాడు; సర్పంచ్‌కు చెప్పుకోమంటాడు. సర్పంచ్ గారికే పత్రిక ద్వారా నివేదించుకుంటున్నాము. గ్రంథాలయాన్ని సక్రమంగా నిర్వహింపజేయగలరని ఆశిస్తాం.

—ఒక విద్యార్థి

* * *

సోషల్ స్టడీస్‌టీచర్లు

నెల్లూరు జిల్లాపరిషత్తువారు కొన్నిరకాల ఉపాధ్యాయస్థానాలకు ఆఖరుగా 30-6-65 తేది దరఖాస్తులు పిలిచారు. సోషల్‌స్టడీస్ ఉపాధ్యాయ వుద్యోగాలకుకూడా దరఖాస్తులు వేయడం జరిగింది. కాని, ఎందువల్లనో వీరినితప్ప, తక్కిన అందరినీ ఇంటర్వ్యూలకు పిలిచారు. సోషల్‌స్టడీస్ స్థానాలనుమాత్రం తాత్కాలికంగా భర్తీ చేశారట. వీరిని ఎండాకాలపు శెలవుల్లో తొలగిస్తారట. ఖాళీలున్నప్పుడు ఇంటర్వ్యూకు పిలవకపోవడం న్యాయంకాదు. దరఖాస్తులువేసి పదకొండు నెలలైనా, వాటి విషయం ఇంతవరకు తెల్పకుండడం విచారకరం. ఇప్పుడైనా వారిని ఇంటర్వ్యూకు పిలచి న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

—సి హెచ్. వెంకటయ్య

* * *

రాపూరు బస్‌స్టాండ్

రాపూరు బస్‌స్టాండు నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, గోనుపల్లి, చిట్టివేలు బస్‌లకు స్థావరం. ఎప్పుడూ ఎంతోమంది ప్రయాణీకులు బస్సులకొరకు నిరీక్షిస్తుంటారు. కాని నీడకు షెడ్‌కాని, మరుగుదొడ్లుకాని, మంచినీళ్ళుకానిలేవు. స్త్రీలైనా, పిల్లలైనా మండుటెండలో మాడుతూ నిల్చొనివుండవలసిందే. ఒంటికొచ్చినా, రెంటికొచ్చినా ప్రాణాలు బిగపట్టుకోవలసిందే. ప్రయాణీకుల ఈ దురవస్థనుగూర్చి పంచాయతీ కించిత్‌కూడా ఆలోచించినట్లే కనపడదు. ఈ సౌకర్యాలు కల్గించడానికి ఆదాయం లేదాఅంటే, మొన్నకూడా బస్‌స్టాండు వేలంలో వెయ్యిరూపాయలకు పైగా వచ్చింది. ఇంటిపన్నులు వగైరాలు బాగ వసూలవుతున్నాయి. అందువల్ల ఆదాయం లోటు ఏమాత్రంకాదు. సర్పంచ్‌గారు ఇప్పటికైనా బస్‌స్టాండులో తగిన సౌకర్యాలు కల్గించెదరని ఆశిస్తున్నాను.

—శ్రీ వి. వేణుగోపాలరావు

— —

శివారెడ్డి పద్యాలు

సవరణ

పత్రికల్లోనొకవాక పదిమందికినిపించ
నేను సన్మానింప నెంచినట్లు,
వాయిదేశ రేవువచ్చె ఎన్నికదాక
పోస్టుపోనుబేశ పోడుయింట్లో!

చాలమందిప్పుడు నెలమోలనిచ్చారు
వుత్తరాలద్వార, మెత్తబడ్డ
పిల్లకెల్లనొదిలిపెట్టి యెడవుల్లోకి
వెళ్లిపోతెదిక్కు వాళ్లకెవరు?

భారమెక్కువైన, భార్యగయ్యాళైనె,
వయసుతీరిపోయిన వదిలిపెట్ట
బిడ్డగాను, వుండివుద్ధరించేదేంటో
వారగజెప్పడేదో వాకరుకారు!

డాక్టర్ అంబేదకర్

సంజీవరెడ్డి నాటినటకు అర్ధమ్మంచు,
కమ్యూనిస్టులకొన్నా కాంగ్రెసోరు
అందరేకమయ్యి అంబేదకరు జయం
తోత్సవమ్ము జరిపిరిదరికి!

పుణ్యధనులు, లోకపూజ్యులు, వుత్తమోత్తములుదారమైన తాముపోయిన
అమరజీవులోళ్ళు, ఆ మహాత్ముల దివ్య
స్మరణ సకలపాపహరముదూచె.

కోవూరు తహశీల్దారు

రైతుపేరటాలు రాశివంపిస్తాడు
బ్రతిమలాడుతాడు, బందువట్లు
హితవుచెప్పుతాడు, యీరకపోతెకిస్తు
లాటపట్టుతాడు తాసిల్దారు!

చిన్నెతొడ్లుబల్లి వుట్టి బండిస్తాడు
వీటరెండుకార్లు వాటుపడితె,
శిస్తుగట్టమంటె చిత్తుచిత్తై బాడు
దెబ్బలాడుతాడిదేందిరైతు!

పెళ్లి

నిగనిగలాడెడు రత్నము
మగరాలాశేఖరయ్య, మగువసీత ము
ద్దుగులానివుప్పు, అన్నిట
తగిన యీడుజోడు హెచ్చుతక్కువలేలా!

కట్టుకోల వాని, ముట్టిలసిగ రెట్టు,
కారులేదు, నరిగకంఠపెరుల
అందువలనకటికి అందలాటెటకాయ;
మొయ్యరానిబరువు మోజుపడకు!

విజయమహలురెడ్డి! విన్నానుసిపేరు
అంతవరకెగాని యింతమటుకు
పరిచయంల తాము పంపారుశుభలేఖ
కళ్లజూచపెళ్లి కాపిద్రాగ!

జాతివివేకం (వాకాడు)

ఎన్నియేళ్లనుంచొ హెడ్మాష్టరుగనుండి
జాతి రిటయిరాయె జాతివివేకం,
వారివలనగొప్ప పేరువచ్చాటుల్ని
పొందె హైస్కూలు ముందుబడితె.

అతి నిగర్వి, మాకు అత్యంతముఖ్యుండు,
స్వచ్ఛమైనమనిషి హెచ్చియమ్ము
అందుచేతనేను అయిన్నుగుణియించి
సంగ్రహంగవ్రాశ నగముచెప్ప!

— —

చిత్రసమీక్ష

(7 వ పేజీ తరువాయి)

సినిమాలోనే జరిగినట్లు జరిగింది. ఈ ఎనిమిది రాత్రిళ్ళు నానా కష్టాలుపడుతున్నా సావిత్రి ఎప్పుడు తీరిలుమార్చి మేకప్ చేసుకోవాల్నో అప్పటికప్పుడు జరిగిపోయిన విషయాల్నుగూర్చి మనం ఆశ్చర్యపడ్డనక్కరలేదు, ఎందుకనంటే యిది తెలుగు సినిమాకాబట్టి!

ఇక ప్రధానంగా లోపం ఎక్కడున్నదంటే కథలో కొంచెం లోతుకుపోయి చూస్తే సహజత్వం పొత్తిగా కనపడదు. అసలు కథకు వొక ధ్యేయం అనేదిలేకుండా వెలితిగా కుదించడం పెద్దలోపం. ఎనిమిది రాత్రిళ్ళు ఎందుకిట్టా సావిత్రి యాతనపడాలి? అట్టా యాతనపడి ఆమె పొందిన అనుభూతికి విలువ యేమిటి? ఆ అన్నిరాత్రిళ్ళు అన్నిరకాలమనుష్యులమధ్య కష్టాలుపడ్డా వాళ్ళల్లో దృశ్యాదృశ్యంగా కనపడే మానవత్వ, మంచితనపు విలువలకు శ్రీకారంచుట్టి 'సింబలైజ్' చేసి సూత్రీకరించివుంటే బాగుండివుండేది. వొక సమగ్రత, పరిపూర్ణత చేకూరివుండేది. ఉదాహరణకు "బాగ్‌తేరహ్"లోలాగా వొక్కరాత్రిలో వివిధరకాల మనుషులతో పొందిన అనుభవాల, అనుభూతుల రామ జీయకతను పొందికగా చిత్రీకరించిన తీరులో సాగివుంటే వొక కళాత్మకమైన జీవం, స్ఫూర్తి వుండేది. అది లేకపోయినందువల్ల యిప్పుడు కేవలం అతుకులతుకులుగానే వుండిపోవడం జరిగింది. నవరసాలని చెప్పబడుతున్నవాటిమధ్య ఒకసమ్మేళనిదిలో వుండవల్సిన నిష్పత్తి లోపించడంవల్లనే కేవలం విడివిడి భాగాల కలయికగానే వుండిపోయింది.

ఆఖరుగా వొక్కమాట-ఇదిగో యిక్కడ యీ సీనులో దర్శకుని ప్రతిభ, తెలివి, 'ఇమాజినేషన్' కనపడుతున్నది అనే చెప్పేపట్టం వొక్కటైనాలేకుండా మొత్తం అంతా ఏదో సాదాచిత్రంలాగానేవుండింది. త్రాగుబోతుసీనులో అద్దాలగోడలాంటిది పెట్టి నాగేశ్వరరావు, సావిత్రి ప్రతిరూపాలను చూపారు, ఇక్కడ దర్శకుని కళాహస్తంవంటిదేదో కన్పించిందికాని, దానికి ప్రత్యేకార్థం యేమీలేకుండా కేవలం సినిమాట్రిక్కులోని శ్రమలేశంశమే అనిపిస్తుంది.

మొత్తానికి నటనలోకూడా సర్కస్ వంటి సాముగరిడీలు చూపవచ్చు ననే సూక్తిననుసరించి నటించిన నాగేశ్వరరావు పీట్లుకోనం చూసిరావచ్చు అంతే.

Our Diamond Jubilee Year

THE CANARA BANKING CORPORATION Ltd.,

Regd. Office: UDIPI. Adm. Office: MANGALORE.

NEVER MIND ....

Interest at 4% P. A. on Savings Bank Accounts

Some people are wondering what to save and why to have a Bank account with a meagre amount of saving. We say never mind, you can open a Savings Bank account with a small amount of Rs. 10/- only at CORPORATION BANK. Some day your Pass Book may show a four figure amount. Because, once you open a Savings Bank account, it will give you a greater confidence to save more and invest more at

CORPORATION BANK

Resolve today to open a Savings Bank Account

—K. Ramadas Nayak, General Manager.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డి

డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు మే 29 తేది నెల్లూరు వస్తున్నారు. జూలై మొదటి వారం వరకు ఇక్కడే వుంటారు.

మంత్రులు

శ్రీ ఏ. సి. శ్రీహరికోట పర్యటన పూర్తి చేసుకొని నెల్లూరు వచ్చివున్నారు. 7 తేది వుదయం సిద్దనకొండూరు రైతులసభలో పాల్గొని, మధ్యాహ్నం బిట్రగుంటనుండి విజయవాడకు పోతారు.

శ్రీ చెంచురామానాయుడుగారు 3 తేది వెంకటగిరి, చిట్టమూరు కార్యక్రమాల్లో పాల్గొని; 4, 5 తేదులు కందుకూరులో వుండి; 6 తేది కడపకు పోతున్నారు. వారు తిరుగా 8, 9 తేదులలో ఆత్మకూరు, ఉదయగిరి తాలూకాలలో పర్యటించి హైదరాబాదుకు పోతారు.

మంత్రుల పెరేడ్

మొత్తానికి కోటసమితి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి మంత్రులచేత 'పెరేడ్' చేయిస్తున్నాడు! ఇప్పటికి ఆరోగ్యమంత్రి మంత్రి శ్రీ శివరామప్రసాద్, రవాణా మంత్రి శ్రీ గురుమూర్తి, రోడ్లమంత్రి శ్రీ రామవులు, మునిసిపాలిటీమంత్రి శ్రీ చెంచురామానాయుడుగారలు చిట్టమూరు సమ్మేళనానికి హాజరైనారు. ఈ తాకిడి నెల్లూరుకుకూడా కొంత తగిలింది.

భవనాల తనిఖీ

రోడ్లు-భవనాలమంత్రి శ్రీ బి. వి. రామవులు మొన్న నిర్మాణంలో వున్న స్త్రీల కళాశాల, హాస్పిటల్ భారీ భవనాలను సందర్శించారు. శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు మంత్రిగారి వెంటవుండి వివరించారు. రూపశిల్పంలో, నిర్మాణ పటుత్వంలో ఈ భవనాలు మంత్రిగారికి సంతృప్తిని కల్గించినట్లున్నాయి.

శ్రీ పున్నయ్య బదలీ

జిల్లాజడ్జి శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు అనంతపురం జిల్లాజడ్జిగా బదలీ గావించబడి, వారిస్థానంలో కర్నూలునుండి శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు నియమింపబడినారు.

పున్నయ్యగారి నిరాడంబరత, నిగర్వత, ప్రసన్నత, మర్యాద అందరి ప్రేమగౌరవాలకు పాత్రునిచేసినవి.

స్థాయిసంఘాలు

జి. ప. లో ఆనం సంజీవరెడ్డిగారికి బలమున్న 5 వ స్థాయిసంఘం కొన్నివిషయాలను పరిష్కరించకుండా వాయిదా వేస్తే; చంద్రశేఖరరెడ్డిగారికి మెజారిటీ వున్న 7 వ స్థాయిసంఘం మరికొన్ని విషయాలను అపరిష్కృతంగా నిలిపివేసిందట. ఇక ఇవి పరిష్కారం కావాలంటే ఈరెండు స్థాయిసంఘాలు సంయుక్తంగా సమావేశం కావలసివుంటుంది. రెండూ కలిస్తే చంద్రశేఖరరెడ్డిదే పైచేయి అవుతుంది. జి. ప. జీవితంలో ఇప్పటికి ఇలాంటి స్థితి కలుగలేదు!

మెజారిటీనిబట్టి సమస్యలు పరిష్కారం కాకుండా, అర్హతలనుబట్టి నిర్ణయాలు జరగడం బాగుండదా?

గూడూరు సబ్ కలెక్టరు

పార్థసారధిగారి పాలన కఠినాతికఠినంగా, విచక్షణా రహితంగా, నిర్దయాపూర్వకంగా వున్నదని ఆ డివిజను రైతాంగం ఘోషపెడుతున్నది. ఈ విషయం మంత్రులకు నివేదించడంకూడా జరుగుతున్నది. రాజకీయ వాదులలోకూడా అసంతృప్తి వున్నది.

పార్థసారధిగారు మంచివారు. ఐ. ఎ. ఎస్. శిక్షితులుకాబట్టి, క్రొత్తవారుకాబట్టి కాస్త సౌమ్యత, సరసత, ప్రజా సాన్నిహిత్యత కొరతగా వుంటాయి. వాటిని కాస్త అలవరచుకుంటే వుత్తమాధికారి కాగలరు.

మరణం

నెల్లూరులో అనాది వార్తాపత్రికలఏజన్సీ సంస్థ మెట్రోపాలిస్ అధిపతి శ్రీ మహంకాళి నరసింహం అనారోగ్యంతో బాధపడుతుండి 29 తేది మరణించారు.

వారి కుమారునికి, కుటుంబానికి మా సానుభూతి.

మేడే మంటలు

మొన్న మేడేనాడు, లెనిన్ మహాశయుడు మళ్లీబ్రతికి నెల్లూరుకు వచ్చివుంటే అమాంతం గుండెలుబాదుకొని చచ్చివుండేవాడు!

తమలోనే సఖ్యతలేని కమ్యూనిస్టులు "ప్రపంచ కార్మికులారా! ఏకంకండి" అనే నినాదాన్ని ఇంకా గుడ్డిగానే జపం చేయడం ఆశ్చర్యంవేస్తుంది. 1 తేది రైట్, లెఫ్ట్ వర్గాలు రెండు మేడేలు ఏర్పాటు చేసుకొని ఒకరినొకరు బాదుకొని, గందరగోళము చేసుకొని, చరితార్థులైనారు.

అన్నాదొరై వువాచ

లెఫ్టువారు జరిపిన మేడే సభకు అన్నాదొరైను, అనగా ద్రవిడ మున్నేత్రకజగం నాయకుడైన అన్నాదొరైను, పిల్చారు, ఆయన వచ్చారు. ఆయన నిజంగా మహావక్త అని రుజువుచేసుకున్నారు. అద్భుతంగా మాట్లాడారు. హాస్యం, వ్యంగ్యం, సూటిదనం, స్పష్టత వారి ప్రతి మాటలో ద్యోతకమైంది. ప్రతిపక్ష పార్టీలన్నికల్సి ఎన్నికల సర్దుబాటుచేసుకొని కాంగ్రెస్‌ను వోడించాలన్నారు. కాంగ్రెస్ అంటే విను గెత్తిపోయువజనం కోరుకున్నదీయుదే నన్నారు. అమర్త్య హిందీ అల్లర్లలో నెల్లూరుకు మద్రాసునుండి డి. ఎం. కె. వారు 21 మందిని పంపి లెక్కగొట్టినారని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించి నేనేమి లెరిదితక్కువ వద్దమ్మనువాడు, ఇంకా ఎక్కువమందిని పంపగల్ను, 21మందిని పంపామని చేసిన ప్రకటన సత్యదూరం పొమ్మన్నారు. మేడే నాడు పూల దండలతో సన్మానంచేసి కొన్న లెఫ్ట్ కమ్యూనిస్టు డెటిన్యూలను గూర్చి మాట్లాడుతూ వారు జైలునుంచి వచ్చారనుకోవడంలేదు, అత్తవారింటినుంచి వచ్చారనుకొంటున్నాను. జైలంటే అంత పులకరగా చూసే త్యాగనిరతి, సైద్ధాంతిక ధీమా వారిలో వుందన్నారు.

ముదమనూరు జామీను

ముదమనూరు మర్డర్ కేసులో జీవిత ఖైదు విధింపబడిన 15 మందిలో శ్రీ మరుపూరు దశరథరామరెడ్డి వగైరా 5 మందికి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వెంకటేశం జామీను ఇచ్చారు.

న్యాయవాదులు శ్రీ ఏ. రామచంద్రారెడ్డి, శ్రీ వి. రాజగోపాలరెడ్డిగారలు ముద్దాయిల పక్షంగా బెయిల్ దరఖాస్తు పెట్టారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు 8½ క్వి (పుట్టి) రూ—		435-00
బి. వి.	,,	420-00
శేనగ్గ	,,	320-00
ఈశ్వర్లు	,,	300-00
వేరుశేనగకాయలు	,,	500-00

శింగపేట గ్రామపంచాయతి టెండరునోటీసు

1966-వ సంవత్సరం మే నెల 14 తేది శనివారము సాయంత్రము 3 గంటల వరకు యీ క్రింద నుదహరింపబడిన పనులకు సీలు వేసిన టెండర్లు యీ క్రింద సంతకము చేసినవారిచే శింగపేట గ్రామ పంచాయతి ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు ఆదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును. వివరములు కావలసినవారు పంచాయతి ఆఫీసు పనిచేయు కాలమునందు పొందవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటుమొత్తం	డిపాజిటు
(1) శింగపేట అరుంధతి పాళెంలోని (పాత హరిజనవాడ) రోడ్డులో రెండు రాతి శ్లాబు కల్వర్టులను కట్టుటకు.	రు. 1500/-	రు. 75/-
(2) మలిరెడ్డివారివీధిలో శ్రీ మలిరెడ్డి విజయ రామచంద్రారెడ్డిగారి యింటి వద్దనుండి రాజవీధి మురికినీటి కాలువలో కలుపుటకు మురికినీటి కాలువను కట్టుట.	రు. 2400/-	రు. 120/-

—దేగపూడి శంకరమ్మ - సర్పంచ్.

చిట్టమూరులో

కోట సమితి మేళా

"ఆపరాదీ విజయ ఘోషలు ఆరరాదీ అగ్నిజ్వాలలు"

—శ్రీ తిమ్మారెడ్డి ప్రబోధం

నెల్లూరుజిల్లాలో పంచాయతీ రాజ్యానికి సంబంధించి సమ్మేళనాలకు శ్రీకారం చుట్టింది కోటసమితి. ఆతర్వాత యీ 'ఐడియా'ను పట్టుకుని, కొన్ని సమితులు మేళాలు జరిపాయి. కాని ఆ బరువు-బాధ్యతలకు తట్టుకోలేక వాటిని మధ్యలోనే మానుకున్నాయి. కోటసమితి మాత్రం ప్రతిసంవత్సరం వట్టుదలగా యీనాటికీ యీ సమ్మేళనాలను మొక్కవోని నిర్మాణ దీక్షతో జరిపిస్తున్నది.

అనలెందుకీ మేళాలు, ఎంత డబ్బు వృధా, ఎంత శ్రమదండుగ అని పెదవి చప్పరించేవారు ఎందరో వుండవచ్చు. కాని వీటిని ఖాతరుచేయకుండానే ఒక దక్షతతో దీక్షతో సమ్మేళనాలను యేర్పాటుచేస్తూ కోటసమితి పతాకాన్ని ఎగురవేసుకొంటూ వున్నారు.

కోటసమితి అధ్యక్షులు మాజీ కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ ప్రశంసలను అందుకున్న వ్యక్తి. మౌలికంగా ఆలోచించి, విపులమైన పథకం ప్రకారం పనులు జరిపించేవ్యక్తి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి. పుష్కలంగా లభించిన అవకాశాలను సరియైన రూపంలో సద్వినియోగం చేసుకొంటూ సమీకరించుకొంటున్న సవ్వడిలేని కార్యకర్త శ్రీ శ్రీనివాసులురెడ్డి. ఇప్పుడుచిట్టమూరులో నాలుగురోజుల పాటు యీ సమ్మేళనాన్ని యేర్పాటు చేశారు. ఇది పంచమ మేళా. ప్రతిసారి వొక్కొక్క కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెడ్తూవుంటారు. గతసంవత్సరం తమ సమితి కార్యక్రమ విజయాలకు దర్పణం పట్టే వొక ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సంవత్సరం వొక మండల రచయిత-పాలికుడు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారిని సన్మానించారు. వీటన్నిటినీ సమితి కార్యక్రమాలు 'త్రైపాదక్సు'గా జరిపిస్తుంటారు.

ఈ పంచమ మేళాకు విశాలమైన వేదికను, భూరియేర్పాట్లను సమకూర్చిపెట్టినది చిట్టమూరుగ్రామం. చిట్టమూరు అంటే చిన్నగ్రామమే అయినా జిల్లాకంతటికీ ఆదర్శ పంచాయతీగా ఎన్నికై ప్రభుత్వం నుండి బహుమానాన్ని పొందిన గ్రామం. కుగ్రామమైనా అన్నివసతులను యేర్పరుచుకున్నది-ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, హాస్పిటల్, విద్యుత్ సరఫరా, తారురోడ్డు వగైరా సౌకర్యాలన్నిటిని సమకూర్చుకున్న గ్రామం. ఒక దశాబ్దానికిపైగా శ్రీ గణపర్తి మార్కండేయ నాయుడుగారు యీ గ్రామానికి సర్పంచ్‌గా వుంటూ చేసిన సార్థకమైన సేవకు చిహ్నాలు, సాధించిన కృషికి ప్రతీకలు యివన్నీ. తమ గ్రామానికి యిన్ని సాధించుకొని ప్రగతిపథంలో నిలబెట్టిన శ్రీ మార్కండేయ నాయుడుగారు ధన్యజీవులు.

ఇక మేళా యేర్పాట్లు – చిట్టమూరులో వొక చిన్న మాయానగర్ వెలసినట్లే వుండింది. విశాలమైన ప్రదేశాన్ని ఆక్రమించి విరివిగా నిర్మించిన ప్రదర్శనశాలలు, వందలాది ట్యూబ్‌లైట్ల వెలుగులో మొత్తం గ్రామమే ధిగేల్‌మనింది. కరెంట్‌కట్ అనేది మన దేశంలో లేదనిపించింది. అయితే మొన్న జరిగిన గాలివానకు ప్రదర్శనశాలలు కూలిపోయి విపరీతమైన నష్టం వాటిల్లినా, వాన వెలిసిన మరుక్షణమే అన్నిటినీ లేవనెత్తి యేర్పాట్లలో యెక్కడా లోటు కన్పించనీయలేదుగాని వర్షం మూలంగా ప్రదర్శనశాలలు అనుకొన్న సంఖ్యలో యేర్పాటుకాలేకపోయాయి. సమితి వ్యవసాయశాఖవారు యేర్పాటుచేసిన ప్రదర్శనశాలలో యీ దిలేఖరి దృష్టికొచ్చిన అంశం ఒకటుంది. నెల్లూరుజిల్లాలో ఎక్కడైనా 'పైనాపిల్' పండుతుందా అని అడిగితే వ్యవసాయ విద్యార్థి ఎక్కడాపండదనే సమాధానాన్ని చెప్తూవుంటాడు యిన్నాళ్లు. కాని యిక్కడ ప్రదర్శనలో పెట్టిన పైనాపిల్ ఫలాలను చూసినతర్వాత వాకాడులో పండుతుంది అని వెంటనే సమాధానం చెప్పవచ్చు. వాకాడులో ఒక అభ్యుదయరైతు యీ పైనాపిల్ చెట్లను 200 దాక జయప్రదంగా పెంచారు. ఈ కొత్త ఫలసాయం గురించిన సమాచారాన్ని యితర ప్రాంతీయ రైతులకుకూడా వ్యవసాయశాఖీయులు అందివ్వగలరని ఆశిద్దాం.

అట్లనే గూడూరు సిరమిక్స్‌వారి ప్రదర్శనశాల వొక విషాద వాస్తవాన్ని వెల్లడి చేసింది. పింగాణి కప్పులు, సానిటరీ వేర్ సామానులు పెట్టారు. లక్షలకొలదీ స్టాకు మిగిలిపోయి మూలుగుతున్నదనే విషాదసత్యం వెల్లడైంది. ఈ విషయంలో తదధికారులేమీ శ్రద్ధతీసుకోరా? వీటికివుండే మార్కెట్టును అన్వేషించలేకపోతున్న అ పరిశ్రమశాఖీయుల అశక్తతకు దిగులుచెందాలి. కుటుంబనియంత్రణ సాధనాలు పల్లీయుల్లో కొంచెం ఆసక్తిని రేకెత్తించి నట్టే వుంది. మహిళాశాఖవారి ప్రదర్శనశాలమాత్రం మరీఅధ్వాన్నంగావుంది; నిజం చెప్పొద్దూ.



కోటసమితి సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించిన చిట్టమూరు సర్పంచ్ శ్రీ గణపర్తి మార్కండేయనాయుడు.

ఇక మేళాలో పాల్గొన్న నాయకులు, ఆ సంగతులు – 2 తేది సాయంత్రం ప్రారంభ సభలో ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ (దల్లవల్లిరాజా), విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. నర్సింగరావుగారలు పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి అధ్యక్షత వహించారు. సర్పంచ్ శ్రీ గణపర్తి మార్కండేయనాయుడుగారి విరాళంతో, మొత్తం 20 వేల ఖర్చుతో వారి తండ్రి బుచ్చినాయుడు జ్ఞాపకార్థం నిర్మించిన ఎలిమెంటరీస్కూలు భవనానికి ప్రారంభోత్సవంచేశారు ఆరోగ్యమంత్రి.

తమగ్రామానికి విద్యుత్తును సరఫరా చేశారుకాని వ్యవసాయానికిమాత్రం వొక్క కనెక్షనుకూడా యింకా యివ్వలేదనే విషాదసత్యాన్ని విన్నవించారు సర్పంచ్ మార్కండేయనాయుడు. ఏంచేస్తాం ఇవన్నీ మనం ఎదుర్కోవల్సిన విషాద సమస్యలు! అంతే. మాట్లాడినవారిలో సూళ్లూరుపేట సమితి వుపాధ్యక్షులు శ్రీ ఎం. పాండురంగారెడ్డి, శ్రీ ఈపూరుకుమారస్వామిరెడ్డి, వెంకటగిరి శ్రీగోపాలకృష్ణయాచేంద్ర వగైరాలున్నారు.

రెండోరోజు కార్యక్రమంలో కొంచెం నిజమైన సందడి, రాజకీయాలూ కనపడ్డాయి. రైతుసభకు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, శ్రీ చెంచురామానాయుడు ప్రభృతులు వచ్చారు. మధ్యాహ్నం శ్రీ తిమ్మారెడ్డి గూడూరు వచ్చినప్పుడు శ్రీ ఎస్. వి. కె. గారు (శాసనమండలి సభ్యులు) చిన్న విందు చేశారు. శ్రీ తిమ్మారెడ్డిగారితో గూడూరులో కొన్ని రాజకీయ సంభాషణలే సాగినట్లున్నాయి.

ఇక చిట్టమూరు రైతుసభలోవిశేషాలు: రైతుసంఘం కన్వీనరు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డిగారి స్వాగతం పలుకుల తర్వాత మొట్టమొదట శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ అమాంతం విరుచుకపడ్డారు–"ఇరిగేషన్ మంత్రిగారి పుణ్యంగా నీటిపనుల విషయాలుకూడారాజకీయాల్లో పడి నలిగిపోతున్నాయి. జిల్లాలో 13 తాలూకాలుంటే నీటిపనుల పనులకు ఇరిగేషన్ మంత్రిగారు 3½ తాలూకాలకే పరిమితంచేసేశారు. ఒక వ్యక్తిచేతిలో అధికారం వుందని తన వర్గీయులు, ఏజంట్లకే పనులు దోచిపెడుతున్నారని అనిపిస్తుంది. కనిగిరి, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరిలో కొంతభాగం–వీటికే లక్షల పనులు గుమ్మరిస్తున్నారు. మిగతా ప్రాంతాలు చిన్న ప్రాజక్టులకుకూడా నోచుకోలేదు, అందులో వదోవంతైనా జరగలేదు. ఇరిగేషన్ మంత్రిగారి యీ నాలుగు సంవత్సరాల హయాంలో వుపయోగకరమైన వొక్కచిన్నపనికూడా జరగలేదు. ఇంజనీర్ల రిపోర్టులకు విరుద్ధంగా ఆజ్ఞాపనలిచ్చి, తయారైన ఎస్టిమేట్లకు కూడా శాంక్షను కాని కుండా చేస్తున్నారని ఆరోపించారు.

—కొరవ 6 వ పేజీలో

కోటసమితి

(5 వ పేజీ కొరవ)

సోమశిలను ప్రస్తావించి వీరు ఇరిగేషన్ మంత్రిగా వున్నంతకాలం అదివస్తుందనే నమ్మకంలేదన్నారు. కొంతమందిని చూస్తే మొట్టబుద్ధవుతుందనేరకంగాతయారై మంత్రికాగానే ముఖ్యమంత్రి కావాలనే విధంగా తయారై గోతులుతవ్వితే రావల్సిన పనులు మనకెట్లావస్తాయి అని కూడా వాపోయారు.

ఇటీవల జరిగిన లైబ్రరీ ఎన్నికల్లో ఇరిగేషన్ మంత్రి ఏజంట్లు కొందరు స్పష్టంగానే యీ సీటివనరుల విషయమై అనుచితమైన మాటలు మాట్లాడి ముడిపేసిన మట్టాలు వుదహరించారుకూడా.

గూడూరు సమితి అధ్యక్షులు శ్రీ ఈ పూరు కుమారస్వామిరెడ్డిగారు నిర్మాణాత్మకంగా మాట్లాడారు. గునపాడు, పెళ్ళకూరు వట్టర్స్ ప్రవాహనాలను వుద హరించి ఇరిగేషన్ సిబ్బంది కష్టసాధింపు పనులను పేర్కొన్నారు. బద్దెపూడి పేరారెడ్డిగారు మాట్లాడుతూ దాకిరేవుబండమీద పులికినట్లు పులికిపోశారు. శ్రీ కోడూరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయరు నీటిని ఇరిగేషన్ మంత్రి వందిసరీతిని దుయ్యబట్టారు. పెమ్మారెడ్డిపాళెం తూముక్రింద నీటిని పారనీకుండా తూము సీలువేయించి, మట్టితో అడ్డుకట్ట పోయించి, అంతకంటే కిందతూముల కింద నీరువదిలారని నీటిమంత్రి మీద విరుచుకుపడ్డారు.

టి. సి. కొండయ్య మాట్లాడుతూ యిటీవల మంత్రి కనిగిరి ప్రాంతాల్లో శంకుస్థాపన చేసిన వథకాల్లో కొన్ని కేవలం రాగితాల వథకాలేనన్నారు. రాష్ట్రంలో యెక్కడైనా సరే పోటీచేస్తానని ఆయన ప్రగల్భాలు పలుకుతాడు. కాని స్వంత పూర్ణో మాత్రం పోటీచేయడు పాపం అన్నారు. వెంకటాచలం సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డి, శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ మార్కండేయులనాయుడుగారిని శ్లాఘించారు.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీ తిమ్మారెడ్డిగారిని పరిచయంచేస్తూ - అధికారంలో వున్నవారు కొందరు పెనుగలు అనుకుంటూవుంటే అట్లాంటివారికి అంకుశంగా వుంటున్న వ్యక్తి శ్రీ తిమ్మారెడ్డి అని అన్నారు. శ్రీ తిమ్మారెడ్డిగారు ఆవేశంతోనే మాట్లాడారుకాని అంత 'వాక' పుట్టలేదు. నెల్లూరుజిల్లాలో యిప్పుడు కలిగిన సంచలనం, ఆందోళన, ఆవేదన, చైతన్యం అద్భుతం అన్నారు. ఈ జిల్లాలో ఇప్పుడే ఆలోచించడం ప్రారంభమైందనీ, ఆలోచించినవాటిని ఆచరించడం ప్రారంభించారనీ వుత్సాహపూరితంగా మాట్లాడుతూ 'అపరాదీవిజయ ఘోషలు, అరరాదీ అగ్నిజ్వాలలు' అని ఆశీర్వదిస్తూ, ఈ టెంపోను అవకూడదనీ, అపితే మీ నడుములు విరగగలవని గట్టిగ హెచ్చరిక చేశారు. ఆ తర్వాత రైతుసంఘాలనుగూర్చి మాట్లాడుతూ ప్రతిఒక్కదాన్ని ప్రభుత్వమే జరిపించాలనే మనస్తత్వంపోయి రైతులే అనధికారిక సంఘాలుగా ఏర్పడి ఇంగ్లండు, అమెరికాల్లో మాదిరి ప్రైవేటుగా పనులుచేసుకొనే యేర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆతర్వాత శ్రీ చెంచురామానాయుడుగారు వుపన్యసించిన పిమ్మట వేమారెడ్డి వెంకురెడ్డిగారు వందన సమర్పణ బాధ్యతను శ్రీ మదుపూరువారికి అప్పగించారు. జిల్లా రైతుమహాసభ అనే బదులు గూడూరు - సూళ్ళూరుపేటతాలూకాల రైతుసభ అంటే బాగుండదా? సభానంతరం శ్రీ మార్కండేయనాయుడుగారింట్లో విందు - దాని అనంతరం నాయకులు వెళ్ళిపోయారు, గ్రామం నిద్రమణిగింది. తర్వాతిరోజు కార్యక్రమవివరం మరువారం.

—మా. ప్ర. వి.

శ్రీ సంజీవరెడ్డి రాక

(మొదటి పేజీ కొరవ)

రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంతో మార్పులు చెందుతున్నాయి. అనుక్షణం ఏదోఒక క్రొత్తమార్పు, క్రొత్తధోరణి కనిపిస్తున్నది. అనూహ్యమైన, అసాధారణమైన వైఖరులు గోచరమవుతున్నాయి. విస్మయం కల్గించే వదంతులు వినిపిస్తున్నాయి. నెల్లూరు కార్యక్రమాల రద్దుకు ఇలాంటి అనూహిత కారణమేదైనా దారితీసివుంటుందా అని మా అనుమానం. అయినా దృఢంగా ఎట్లాచెప్పగలం?

దీనికి కారణాలు మేము ఇలా వూహిస్తున్నాము. నెల్లూరు కార్యక్రమాల రద్దుకు రాజకీయాలే ప్రధానమైన కారణమనే నమ్మకంతోనే మేమీ వూహాగానాన్ని ప్రారంభిస్తున్నాము.

జిల్లారాజకీయ పరిస్థితులు మనకందరికీ తెలుసు. ఇందులో బ్రహ్మానందరెడ్డిగారి వైఖరి కూడా మనకు తెలుసు. సంజీవరెడ్డిగారి ధోరణి మనం ఇదివరకే తెలుసుకున్నాము. ఈ సమయంలో సంజీవరెడ్డిగారు నెల్లూరు సభలో వుపన్యసించడమంటే, వారి దాడి ఎవరిమీద యెట్లా సాగుతుందో ఎవరికి తెలుసు? అమధ్య హైదరాబాదులో జరిగిన సన్నివేశాన్నిబట్టి దీన్ని వూహించడం కష్టంకాదు. అటువంటి సందర్భంలో తన వర్గీయులనుకునేవారికి నష్టదాయకంగా, అవమానంగా భావించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి మెలకువగా తప్పించివుండకూడదా? అదీగాక నెల్లూరు కార్యక్రమంలో ఒకవర్గం ప్రాధాన్యం వహిస్తుంది; అధిక్యత వహిస్తుంది, దాన్ని రాజకీయంగా వుపయోగించు కుంటుంది; అటువంటప్పుడు దానికి అవకాశం కల్గించకుంటే దిక్కుతీరు వుందని అభిప్రాయపడి వుండకూడదా? అంతేగాక నెల్లూరు విషయాలపై పట్టు వుంచుకోడానికిగాను ఈ బిగింపు చేశాడనీ అనుకోకూడదా?

స్థానికమైన ఈ కారణాలే కాక, ఇంతకంటే పెద్దది, విశాలమైనది, ముఖ్యమైనదీ అయిన కారణం ఇంకొకటి వుండ వచ్చుననికూడా వూహ. ఈవూహ వాస్తవమైతే ఆంధ్రరాజకీయాల రూపురేఖలేమారిపోగలవు. నెల్లూరుజిల్లాలోవలె విప్లవతుల్యమైన పరిణామం ఒకటి ఏర్పడగలదు. సత్యనారాయణరాజుగారి విడబాటునాటి పరిస్థితి కలుగగలదు. కాని ఇలాంటిది సంభవమని బల్లగుద్దిచెప్పడం సాహసమే అవుతుంది. సంభవంకాదని చెప్పడంకూడా పొరపాటుగావచ్చు. ఆవిధంగా క్షణక్షణ మార్పులకాస్పదంగా వున్నాయి ఆంధ్ర రాజకీయాలు.

నెల్లూరు కార్యక్రమాల రద్దుకు మరొక కారణంకూడా వూహింపబడుతున్నది. కాని దాని ప్రస్తావన ఇప్పుడుకాదు. మొత్తానికి ఈ కార్యక్రమాలు రద్దుకావలసిన పరిస్థితి మాత్రం కొందరికి ఆశ్చర్యాన్ని, కొందరికి ఆవేదనను, కొందరికి ఆగ్రహాన్ని కల్గించినట్లు కనబడుతుంది.

— —

హైదరాబాదులేఖ

(మొదటి పేజీ కొరవ)

చనా. కాని ఈ ప్రాజెక్టు కట్టి 6 సంవత్సరాలు దాటినా ఇంతవరకు 20,000 ఎకరాలుకూడా సరిగా సాగులోకి రాలేదు. రెండవ పంట అంటూ అసలు మంజూరు పొందినదిలేనేలేదు. గత మూడేళ్ళనుంచి ఈ జలాశయంనీటిని గోదావరిలోకి వదలుతున్నారు. ఇందువల్ల డెల్టాభూములకు, ధవళేశ్వరం ఆనకట్టక్రిందిలభించే భూములకంటే అదనంగా నీటి పారుదలావకాశం కలుగుతున్నది. గత ఐదారు సంవత్సరాల్లో కదం ప్రాజెక్టు భూములను వరి సాగుకు అనుకూలంగా అభివృద్ధిచేసివుంటే, గోదావరిలోకి నీరును వదల వలసిన అవసరముండేదికాదు.

గత మూడు సంవత్సరాలనుండి కదం రైతులకు అన్యాయం జరుగుతూనేవుంది. కాని ఈసారి మాత్రమే అది ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని దృష్టికి వచ్చింది. అదిలాబాదు జిల్లా నాయకులైన జె. వి. నరసింగరావుగారుకూడా ఎన్నికలకు ముందుగానే తమ నియోజక వర్గంలో ఈ ప్రాజెక్టు ఆయకట్టుదార్ల మహాసభఅంటూ జరిపించి తీర్మానాలు చేయించగలిగారు. గోదావరి జిల్లాల్లో నీరిచ్చినవాడే రాజన్న సంగతి అందరికీ తెలిసిందే. "ఏ. సి." గారికి ఈరోజున నెల్లూరువలె పలుకుబడికలజిల్లా పశ్చిమ గోదావరి అంటే అతిశయోక్తి కాదు.

ముఖ్యమంత్రి ఈ విషయమంతా దర్యాప్తు చేస్తామన్నారు.

— —

మంత్రుల శాఖలు

(మొదటి పేజీ కొరవ)

ష్టంగా, అనిశ్చయంగా వున్న రాజకీయ సంబంధ బాంధవ్యాలు ఒక నిర్దుష్టమైన దశకు రావలసి వుంటుంది. వ్యక్తులమధ్య, వర్గాలమధ్య సంబంధాలు పునర్వ్యవస్థీకరణ జరగవలసి వుంటుంది. ఇదంతా తేలుటకు మేమానం గడువచ్చు. అప్పుడు కాని ఈ మార్పులనుగూర్చి ఇదమిద్ధంగా చెప్పలేము - ఈ ధోరణిలో వినబడుతున్నవి శాఖల మార్పులకు సంబంధించిన వార్తలు; వూహాగానాలు.

ఇంతకూ ఈ మార్పు అనేది వుంటే గింటే, నేటి వాతావరణంలో వాటి ప్రభావం నెల్లూరుమీద పడకుండా ఎట్లాపోతుంది? ఏది ఎటు పరిణమిస్తుందో వేచి చూద్దాం.

ఒకటిమాత్రం స్పష్టం. రాష్ట్ర రాజకీయాలు మాత్రం శరవేగంతో నడులు తిరుగుతున్నాయి.

— —

పంచాంగం

వృష్టి

మే నెల 15, 16, 17 తేదీలు అఖండ విశేష చిత్ర వృష్టి యోగము. 19 తేది అంగారకచలనం.

కృత్తికకార్తె

మే నెల 11 తేదీ పగలు 11–38 కృత్తికకార్తె.

మే నెల తిథులు

7 శని	తదియ	రా. 12-00	గం.వ.
8 ఆది	చవితి	రా. 12-20	గం.వ.
9 సోమ	పంచమి	రా. 1-07	గం.వ.
10 మంగళ	షష్ఠి	రా. 2-19	గం.వ.
11 బుధ	సప్తమి	రా. 3-48	గం.వ.
12 గురు	అష్టమి	రా. 5-33	గం.వ.
13 శుక్ర	నవమి		పూర్తి.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

— —

మక్తాయాలము

నెల్లూరు సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

O. S. No. 22 of 1959.

శ్రీ పెనుమల్లి దయాకరరెడ్డి —వాది.

పెనుమల్లి గోపాలరెడ్డివగైరా—ప్రతివాదు

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, వీరంగుంట గ్రామములోని సర్వే

నెం. 56–A & B

నెం. 57–A & B

58, 59, 60, 62, 64-B, C & D లలో వుండు యు 14–14 సెంట్లు మాగాణి 1966–1967 సంవత్సరముకుగాను వీరంగుంట గ్రామంలో పోతరాజు దేవాలయం వద్ద 15–5–66 తేది సాయంత్రం 4 గం॥ నుండి ఏకసాలు కౌలుకు బహిరంగముగా వేలంవేయబడును. పాటముందు డిపాజిటు రూ. 250/- లు హెచ్చుపాటదారు, మక్తా మొత్తము పూర్తిగ చెల్లించిన తర్వాత నే భూమి స్వాధీనము చేయబడును.

—మహమ్మద్ రజాకాలి–రశీవరు

కార్యదర్శి నియామకం

నెల్లూరుజిల్లా శ్రీ విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘము సెక్రెటరీగారగు శ్రీ నెంద్రవాకం మునుస్వామిఆదారి 2-5-66 తేది వుదయం 6గంటలకు అకాలమరణం చెందినారు. పై సంఘమువారు వారికుటుంబమునకు సానుభూతి తెల్పడమైనది. పై సంఘ కమిటీసభ్యులు, ప్రెసిడెంటుగారగు వాళిలి వెంకటరత్నాచారివారి అనుమతి మీద బుడంగుంటభూపాలాచార్యులను తత్కాలికముగ సెక్రెటరీగా ఎన్నుకోవడమైనది.

గెరికపాటి చంద్రాచార్యులు

కోశాధికారి, నెల్లూరు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు సంతపేటలో "ఈగలోను వీధి" ప్రక్కన నెం. 10/197 గల మిద్దె యిల్లు. క్రింద మిద్దెమీద అన్ని సదుపాయములుగల ఇల్లు అమ్మబడును. వెల వుమారు రూ. 12,000/- లు - వివరములకు:-

పోలవరం పెంచలయ్య

బొగ్గులవీధి, సంతపేట, నెల్లూరు.

నెల్లూరుటౌన్ స్టేట్ గవర్నమెంటు ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ స్టోర్సు - లిమిటెడ్

వివరణ

ఇటీవల ఒకటి–రెండు స్థానిక వార్తాపత్రికలలో నెల్లూరు గవర్నమెంటు ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ స్టోర్సునుగూర్చి సత్యదూరములైన ప్రచురణలు చేయబడినవి. స్టోరు దినదినాభివృద్ధి చెందుచుండగా ఈ ప్రకటనలు తాత్కాలికముగానైన లేనిపోని అపోహ కొందరిలో కలిగించవచ్చును. అందుచే యదార్థపరిస్థితి తెల్పుటకై ఈ క్రింది సంక్షిప్త ప్రకటన చేయడమైనది.

స్టోరులలో తరుగు సర్వసాధారణము. అట్టిని గుడ్డిగా తరుగును తోసివేయుటకంటే సదరు తరుగులు సకారణమా? కాదా? ఏ సరుకులలో తరుగు వచ్చినది అని విచారించుట సక్రమపద్ధతి. అందులకే తరుగులకు బాధ్యులైన సేల్సుమెన్ వద్ద నుండి సంజాయిషీ తీసికొని పరిశీలన జరుగుచున్నది. మరియు దర్యాప్తు సమయమున తరుగులకు బాధ్యులైన సేల్సుమెన్ ఆయా స్థానములయందు ఉండుట మంచిదికాదని సస్పెండు చేయడమైనది. ఈ సస్పెన్షన్ గూర్చి పైన తెల్పిన వార్తాపత్రికలు లేనిపోని ఊహాగానములు చేసినవి.

సస్పెండు చేయబడిన సేల్సుమెన్‌లలో ఒకరైన శ్రీ టి. టి. రాజుమీద నేరములను కప్పిపుచ్చి, మరలా ఉద్యోగము యిప్పించుటకు ప్రయత్నము చేయుచున్నారని నెల్లూరు నార్తు సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారువారిపై లేనిపోని అభాండములు చేసినవి. నిజానిజములు కనుగొనక మరికి తోచినరీతి యిలాంటి అసహ్య ప్రకటనలు చేయుట చాలా శోచనీయము.

బిజినెస్ మేనేజరుగారిని గూర్చి కొన్ని అభూతకల్పనలు చేసినవి. సదరు బిజినెస్ మేనేజరుగారు వచ్చిన అనతికాలములోనే స్టోరు సర్వతోముఖముగా శాఖోపశాఖలుగా శీఘ్రాభివృద్ధిచెంది, నేడు ఆంధ్రప్రదేశ్‌లో పేరొందిన స్టోర్సులో ఇది ఒకటిగా పరిగణింపబడుచున్నది. ఇటీవల మార్చినెలలో తనిఖీచేసిన సహకార సంఘముల అడిషనల్ రిజిస్ట్రారుగారు ఈ స్టోరును ఎంతో కొనియాడిరి. ఆడిట్‌రిపోర్టులనుండి సేకరింపబడిన ఈ దిగువ వివరములు స్టోరు అభివృద్ధిని చూపించును.

మెంబర్లసంఖ్య:-

	1962–63	1963–64	1964–65
మెంబర్లసంఖ్య	548	969	1496
షేరుధనము: రు.	7390-00	11,130-00	14,965-00
నికరాదాయము: రు.	1372-09	10,025-33	13,230-13

పి. వి. రత్నం - ప్రెసిడెంటు.

గూడూరులో అంబేడ్కర్ జయంత్యుత్సవము

అభినవ మనువు డా॥ బాబాసాహెబ్

బి. ఆర్ అంబేద్కార్

M.A., Ph.D., D.Sc., D.Litt., LL.D., J.P., Bar-at-law.

75-వ జయంత్యుత్సవము గూడూరులో శ్రీ ధర్మరాజుల దేవాలయము ముందు 15–5–66 ఆదివారము జరుపబడును. ఎల్లరు విచ్చేసి సభను జయప్రదముచేయ ప్రార్థన

జయంతి సంఘం, గూడూరు.



కండల నొప్పులు పోగొట్టుకోండి

ఇదిగో

అమృతాంజనమ్ము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు వున్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి ఉంటుంది ఒకే సీసా చాలా కాలం వస్తుంది. 70 ఏళ్ళ పేరు గడించిన అమృతాంజన్ బెణుకులు, తలనొప్పికి, గుండె జలుబుకు, ఇతర బాధలు, జలుబులు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, నిత్యజీవితంలో బాధ్యతయాతనొప్పులను, జలుబులను ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా, అట్టపెట్టెలో వస్తుంది. సీసా 'అల్యూ'కాప్‌తో పెట్టి వేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు · బొంబాయి · కలకత్తా · ఢిల్లీ

చిత్రసమీక్ష

నవరాత్రి

"నటులలో నాగేశ్వరరావు ఫీట్స్‌కోసం చిత్రం చూడవచ్చు"

మీరు గమనించేవుంటారు, బంగోరె యీమధ్య సినిమా సమీక్షలు చేయడం మానుకొన్నాడు. అంటే దాసర్థం యిటీవల దాక తెలుగు సినిమాలుచూడడమనే దుర లవాటును తాత్కాలికంగా మానుకొన్నా డనేకాని, యీమధ్య వచ్చిన తెలుగుసినిమా లన్నీ వరమచెత్త అనిమాత్రం కాదని గమ నించప్రార్థన. అయినా మన వెర్రి కాని తెలుగు సినిమాలోకంలో చెత్త సినిమా లంటూ లేనికాలం వుంటదుకదా!

అయితే యింతకూ ఈ 'నవరాత్రి' ఎట్లావున్నదంటావ్ అని అడిగితే-ఎప్పటి లాగే తెలుగు దినపత్రికలవారు ముందు గానే బాగున్నదని ముక్తకంఠంతోవ్రాశారు గనుక నేనొక్కణ్ణి బాగ లేద ని వ్రాస్తే విలువవుండదుగనుక నేనుకూడా నవరాత్రి బాగున్నదనే తప్ప మరోలా అంటేబాగుం డదుగదా! అయితే ఒకటిమాత్రం గమనిం చమని కోరుతున్నాను-నవరాత్రి బాగుంది అని అంటున్నానుకాని గొప్పగావుంది అని మాత్రం అనడంలేదు. బాగానే వుంది గొప్పగాలేకపోవడం ఏమిటీ అంటే గిరీశం ఎప్పుడో అన్నాడుగదా-మనతెలుగువాళ్లు 'ఒరిజినాలిటీ' లేని వాట్టి దన్నులోయ్ అని! ఇది నేరుగా తెలుగులోనే తీసిన చిత్రమైతే గొప్పో గిప్పో చర్చించుకోవచ్చు. కాని తొలుత అరవంలోతీసిన చిత్రాన్నే అచ్చు గుద్దినట్లు కాపీకొట్టి తెలుగులో చూపారు కాబట్టి, కాపీకొట్టడం గొప్ప అనేవాణ్ణికాదు గనుకనే నేను ఆమాట అనవల్సివచ్చింది. పోనీ ఆ కాపీకొట్టడంలోనైనా తెలివి, ప్రతిభ అనే పదార్థాలు వుపయోగించారా అంటే అదీ కనవళ్లేదు. ఇదీ వున్నసంగతి.

ఒకే నటుడు నాటకంలోని ప్రధాన మైన పాత్రలన్నిటినీ ధరించడంవల్ల రస వుష్టికి లోపం వాటిల్లుతుందనే యింగిత జ్ఞానం మన సినీనిర్మాత దర్శకుల కు వుండడంలేదు. అందువల్లనే యీమధ్య మనసినిమాల్లో డబుల్‌యాక్షన్లు వుంటూనే వున్నాయి. ఇప్పుడు ఏకమ్మొన వారన బెట్టి తొమ్మిది యాక్షన్లు వొక్క నాగేశ్వర రావు చేస్తాడు; నవరసాల పేరుతో తొమ్మిది పాత్రలను వొకరే ధరించడంవల్ల నటుల వద్దు క్రింద సినిమాఖర్చు తగ్గితే తగ్గిందేమోకాని; రసప్రాప్తిమాత్రం జరగ

బం. గో. రె.

లేదంటే వినేవాడు వుండడుకదా! ఒకే సినిమాలో వొకే నటుడు ఎన్నోరకాల పాత్రలు ధరించి ఎన్నోరకాల యాక్షన్లు చూపడం వొక సర్కస్ క్రీడగా జరిగి పోతున్నది.

సినిమాఅంతా వొక్క నాగేశ్వరరావు, సావిత్రే చెడుగుడు ఆడినట్టుగా ఆడారు. సావిత్రి యిందులో బి ఎ చదువుతున్న అమ్మాయి, హతోస్మి! తాను ప్రేమించిన నాగేశ్వరరావుతోగాకుండా మరొకరితో పెళ్లి నిశ్చయించారని తన తండ్రితో ఘర్షణ పడి ఇల్లు వదలిపోయి వరసగా ఎనిమిది రాత్రిళ్ళు ఎనిమిది రకాల మనుషులతో గడిపి తనశీలాన్ని యేమాత్రం చెరచుకో కుండా ఆ ఎనిమిదవరాత్రి వేకువన తెల్సు కొంటుంది. తనతండ్రి పెండ్లినిశ్చయించింది తాను ప్రేమించిన అసలు నాగేశ్వరరావు తోనే అని. అది తెల్సుకోకుండా తాను ఇల్లువదలి ఎనిమిదిరాత్రిళ్ళు కష్టాలు పడ్డా నని తెల్సుకొని వరుగెత్తుకొని తొమ్మిదవ రాత్రికల్లా తన ప్రియుడైన అసలు నాగే శ్వరరావు దగ్గరికివెళ్ళి అయనతో పడక మీద పొర్లాడుతుంది, పొర్లాడించు కుంటుంది. ఈ అఖరుసీను మరీ ఘోరంగా వుంది. సావిత్రి మోజావతి స్వంతంగా తెలుగులో కర్తమాచేయించి సిర్మించింది. గనుక యీ రకంగా ఆఖరుసీనులో నాగే శ్వరరావుతో డన్‌లప్ బెడ్డుమీదపడి ఆ రకంగా పొర్లాడడానికి ఎట్లాపొప్పుకున్నదా అని ఆశ్చర్యం వేసింది. ఈఅరవసినిమాలో కూడా సావిత్రే నటించిందట. అయితే అరవంలో గూ ఆఖరుసీన్లో శివాజీగణే శన్‌తో ఇట్లాపొర్లాడిందోలేదోతెలియదుగాని అసలింతకూ మనసెన్సార్ రాక్షసులకళ్లల్లో మట్టిగొట్టి ఆ కత్తెరనుండి ఎట్లా తప్పించు కొన్నారో ఆశ్చర్యం వేస్తుంది. ఎట్లయి తేనేం మొదటివారం అయి రెండోవారం వచ్చేసరికి థియేటర్‌వాళ్లు ఆ భాగాన్ని మాత్రం కత్తిరించిపారేశారట. మొత్తానికి విడ్డూరంగానేవుంది ఈ తతంగం. అయితే ఆ వొక్కఅంశంలోతప్ప (ఆ అంశాన్ని కట్ చేయడం జరిగిందిగనుక ఆ ప్రస్తా వన వదిలేద్దాం) మరెక్కడకూడా సెక్సును ప్రతిబింబించనీయకుండా, దిక్కుమాలిన ద్వ్యాయి ట్సు పెట్టి విసిగించనీయకుండా మొత్తంమీద పరిశుభ్రంగా తీశారు దర్శ కులు శ్రీ తాతినేని రామారావుగారు.

ఇక నాగేశ్వరరావుగారి నవపాత్రల నటనీకులకువస్తే అన్నిపాత్రలను చక్కగా నటించుకొద్చారని, చక్కగా పోషించ గలిగారనే అనవలసివుంటుంది. ఇక సావిత్రి నటన పిచ్చాసుపత్రి సీనులో అద్భుతంగా వుందనే చెప్పాలి. మొత్తం చిత్రానికల్లా రెండేరెండు ప్రాణవంతమైన ఘట్టాలు. వీధిభాగోతం సీను, పిచ్చాసు పత్రిసీను-యీ రెండూ ఆహ్లాదకరంగా వున్నాయి; పిచ్చాసుపత్రిసీను కొంచెం విసుగనిపించినా. నెల్లూరుజిల్లా గుండా లమ్మపాళెం దగ్గర వంటసూర్పిడి దృశ్య చిత్రీకరణ పెద్దగా యేంబాగులేదు.

నవరాత్రుల్లో నాలుగోరాత్రి కాబోలు భయంకరమైన కుష్ఠురోగిగావుండిన సుందరరామయ్య నవరాత్రినాడు దాదాపు బాగైపోయిన మామూలుమనిషిగా పెండ్లి సీనులోహాజరువేసుకోవడం అద్భుం తెలుగు

—కొరవ 4 వ పేజీలో

"నాగేశ్వరరావు, సావిత్రి ఉత్తమ నటనకోసం మనమీచిత్రం చూడాలి"

తెలుగుసినిమా నిర్మాతలలో, దర్శకు లలో స్వంతబుద్ధి రానురాను నశిస్తూవుంది. పరాయివారి మేధను ఎరువుతెచ్చుకొని కరువు తీర్చుకుంటున్నారు. హిందీవారు నిర్మించిన సినిమా కథనో, అరవవారు తెరకెక్కించిన సినిమాకథనో తీసుకొని, అక్కడక్కడా కొద్ది అతుకులువేసి తెలు గులో చిత్రం నిర్మించేసి, ఫలానా ఆయన

శ్రీ గిద్దలూరు గోపాలరావు

దర్శకత్వమని, ఫలానా ఆతను నిర్మాత అని పెద్దపెద్ద అక్షరాల్లో సగర్వంగా వేసుకుంటున్నారు. ఒకచిత్రాన్నిచూచిఅదే మాదిరి మరోచిత్రం తీసేందుకు, ఒక దర్శ కుడు అవసరమా?


ఇలా పరభాషలలో తీసిన చిత్రాలనే తెలుగులో మరలా తియ్యటంతో, మన చిత్రాలలో తెలుగుతనం లోపిస్తూవుంది. మనచిత్రనిర్మాతలు, దర్శకులు స్వతహాగా ఆలోచించేశక్తి లోపించినవారా అనిపిస్తూ వుంది.

అరవంలో యిదివరకు తీసి వున్న చిత్రాన్ని ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్సువారు, విజయదామండేశ్వరి పతాకంక్రింద, తెలు గులో "నవరాత్రి"గా నిర్మించి వారి సినిమా జన్మతరింపజేసుకొని, తెలుగు ప్రేక్షకుల జన్మగూడా తరింపజేశారు.వారికి ఆయురారోగ్య భాగ్యములుకలుగుగాక!

శృంగారం, హాస్యం, కరుణ, రౌద్రం, భీభత్సం, భయానకం, వీరం, అద్భుతం, శాంతం అనే నవరసాలను చొప్పించి, తొమ్మిదిరాత్రులలో చూపించి, నవరాత్రి చిత్రాన్ని నిర్మించామని చెప్పుకుంటున్నారు నిర్మాతలు. నవరసాలు యీనాడు ప్రతి చిత్రంలోనూ వుంటున్నాయి. ఈ చిత్రం లోనే పెద్దగా ప్రత్యేకత ఏమీ లేదు. అయితే యీ చిత్రంలో ప్రత్యేకత ఏమి టంటే, విభిన్న మనస్తత్వాలుగల తొమ్మిది పాత్రలను అక్కినేని నాగేశ్వరరావు పోషించటం. వేషంలోను, వాచకంలోను, మనస్తత్వంలోను ఎక్కడా పోలికలేని తొమ్మిదిపాత్రలను తొణకని గాంభీర్యంతో పోషించి తన అసమాన ప్రతిభను చాటు కున్నాడు నాగేశ్వరరావు. ముఖ్యంగా దేవదాసుగా, కుష్ఠురోగి సుందరరామ య్యగా, డాక్టరు కరుణాకర్‌గా,శాంతన్నగా నాగేశ్వరరావు నటన మరపురానిది.

సావిత్రిగూడా తనశక్తివంచనలేకుండా

—కొరవ 9 వ పేజీలో



సి. రాజేశ్ కావలి

ప్ర: ఏ. నాగేశ్వరరావుగారు హైదరాబాదు నుండి మదిలీ మార్చి మరల మద్రా సుకు రావటం, చిత్రాలలో నటించటము జరుగుతుంది. ఎందువలనో తెలుసుకో వచ్చా?

జ: ఇంతకుముందు 'జమీన్‌రైతు'లో ఈ విషయమై నాగేశ్వరరావు ప్రసంగాన్ని ప్రచురించాను. ఇంతకుముందు సంవ త్సరానికి నాలుగు చిత్రాల్లోమాత్రమే నటిస్తానన్నారు ఆయన. ఇప్పుడానిర్ణ యాన్ని మార్చుకొని ఎన్నైనానటి నంటున్నారు. కాబట్టి మద్రాసుచిత్రాల్లో కూడా నటిస్తున్నారు.

కమలాకర రెడ్డి పెమ్మారెడ్డిపాళెం

ప్ర: పల్నాటియుద్ధములో వీరభద్రుడుగ నటించినవారెవరు?

జ: త్యాగరాజు

చావ గాంధీచౌదరి పెద్దపాడు.

ప్ర: 'దుష్యంతమహారాజు'ను 'స్త్రీ'లో సూర్యవంశపురాజుగను,'శకుంతల' లో చంద్రవంశపు రాజుగను చూపించి నారు. ఏదినిజం?"

జ: హిందీవారికి సూర్యవంశము, మనకు చంద్రవంశము.

సోడా సుబ్బులు కావలి

ప్ర: నాగేశ్వరరావు అమెరికా వెళ్ళినప్పుడు రామారావుగారు బాధపడ్డాడట. ఇప్పుడు రామారావు మరీబాధపడ వచ్చునా?

జ: అమెరికా వెళ్ళారని బాధపడ్డారనుకోను

ఎం. ఎ. బషీర్ ఎ.ఎస్. పేట

ప్ర: "సినిమా రాజకీయాలు" యీమధ్య మాటుగా వున్నట్లున్నాయే? పేరుకోసం ప్రాకులాడనివాడు "రామారావు"అని మీరొకసారి వ్రాశారుకదా, మరిప్పుడు తనకు రాలేదనికదా అంతకసిగ హైదరా బాద్‌లో మాట్లాడింది? ప్రభుత్వాన్ని విమర్శించింది? ఇలాంటి స్వార్థపరులు బాడిదెలో నిప్పరవ్వ వున్నట్లువుంటా రని ఇకనైన మీరు అంగీకరిస్తారా?

జ: హైదరాబాద్‌లోని ఆయన వుపన్యా సాన్ని చదివినతర్వాత నా అభిప్రా యాన్ని మార్చుకున్నాను.

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే పంపాలి.

శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
మద్రాసు—33.

నాగేశ్వరరావు ఎ. పాళెము.


ప్ర: మద్రాస్‌లో ఇద్దరు మిత్రులు (తెలుగు) సినిమా నడదిన్నా వారాలు పైనైనా తెలుగుపిక్చర్ నడిచినదా?

జ: నడిచినది.

ఎం. సుబ్బారావు కావలి

ప్ర: లక్షాధికారి తీసినవారి రెండవ సాంఘికచిత్రములో హీరోయిన్ అంజలీదేవిగారా?లేక కాంచన? ఎవరు అయినది తెలుపవలయును.

జ: కాంచన.



ఇండియన్ స్టాండర్డ్సు ఇన్‌స్టిట్యూటు పరిగణను పొందిన
ఏకైక ప్రథమ నెల్లూరుసంస్థ
ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్,
నెల్లూరు-2 — (ఆంధ్రప్రదేశ్)
వ్యాపార, తదితర వివరములకు
ఆంధ్ర బోన్‌మీల్ కంపెనీ—నెల్లూరు-2.

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
•
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకుల పేట—నెల్లూరు

పుత్తూరు డి॥ ము॥ కోర్టులో

So. 32 of 63. O.E.P. 161 of 65
ఆర్. ధర్మానాయుడు —వాది.
కె. మాణిక్యంనాయుడు —ప్రతివాది.

వేలం ప్రకటన:- ఈ నెంబరు ప్రతివాది, వాదికి చెల్లించవలసిన డిక్రీబాకీకి ప్రతివాదియొక్క షెడ్యూలుఆస్తిని వేలము నకు తెచ్చి 13-6-66 తేదిన వేలమునకు వాయిదా వేయబడియున్నది. సవాల్‌దార్లు వచ్చి సవాలు చేయవచ్చును.

షెడ్యూలు:- చిత్తూరు డి॥ సత్యవేడు తాలూకా, మాలగుంట అనే కృష్ణాపురం గ్రామమెట్ట దాబలా పుంజ సర్వే

నెం. 135/6 రు, యు 0-51 ట్లు.
నెం. 135/7 రు, యు 0-13 ట్లు.
—కుల్లు:- యు 0-64 ట్లు.

గ్రామ నత్తం సర్వే నెం. 122/19 రు మునిరత్నంనాయుడు యింటికి, పెరటికి:- [ప-తూ] రాజవీధికి [వు] దేశప్పగారికు [ద] యీ మధ్య. [వు-ద] అ. 110 లు [తూ-ప] అ. 36 లు గల బాగా. యిందులో గల పూరి చుట్టుయిల్లు.

—కె. కృష్ణమనాయుడు,
వాది అడ్వకేటు.

విశాఖపట్నం జిల్లాజడ్జి కోర్టులో

O. P. No. 19 of 1966.
శీలామంతుల సూర్యప్రకాశరావు ... —పిటిషనరు.
శీలామంతుల వసుంధరం ... —రెస్పాండెంటు.

పై కోర్టులో పిటిషనరు రెస్పాండెంటుతో విడాకులు ఇప్పించేనిమిత్తం స్పెషల్ మేరేజిఆక్టు Sec. 27 క్రింద (రెస్పాండెంటుతో జరిగిన వివాహం రద్దుపరపించే నిమిత్తం) పిటీషను దాఖలు చేసెను. ఆ పిటీషను 15-6-66 తేదికి వాయిదా వడియున్నది. గాన మీరు స్వయముగా గాని, వకీలుద్వారాగాని ఆ తేదిన పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారణ జరుగుననియుందుమూలకముగా తెలియచేయడ మయినది.

—కూరెళ్ళ సోమేశ్వరరావు,
పిటీషనరు అడ్వకేటు.

గుడివాడ సబ్ కోర్టులో

O. S. 31 of 60. E. P. 66 of 65.
E. P. No. 338 of 1966.
వీరమాచనేని రాణి వగైరా (మైనారులు) తల్లి వీరమాచనేని జయలక్ష్మమ్మ —పిటీషనర్లు-డిక్రీహోల్డర్లు.
వీరమాచనేని శీతారామయ్య —రెస్పాండెంటు-జె. డెట్టర్.

ఈ నెంబరు డిక్రీబాకీక్రింద ఈ నెంబరు జె. డి. తాలూకు జరుగు స్థిరాస్థి యాలం పాటలో డి. హో. తరపు యలమంచిలి శీతారామయ్యగాని, యలమంచిలి ధనకో శేశ్వరరావుగాని వేలంపాట పాడుకొనుటకు Bid & Set పర్మిషను కోరుచూ, దాఖలుచేసుకున్న పిటిషను పై జె. డి. కు నోటీసు నిమిత్తము 17-6-1966 తేదికి వాయిదావేసినారు. సదరు పిటీకి ఆక్షేపణ వున్నయెడల సదరు తేదీ పగలు 10-30 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనియెడల యెక్సుపార్టీ వుత్తర్వులు యివ్వబడును.

—టి. వి. శర్మ,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

** వారం వారం **

(3 వ పేజీ తరువాయి)

పనులన్నీ కల్పి పరిశీలించవలెను. మనకు కావలసింది పెరిగే జీవనప్రమాణాలు, సాంఘిక న్యాయం, సమత, అందరికీ ఆహారం, ఉద్యోగం, ఆనందం, వ్యక్తి స్వేచ్ఛ. ఇది మళ్ళీ ఒక తిరుగులేని సూత్రంగా వుండరాదు. పదములకు మనం దాసులం కారాదు."

ఇంకా వినండి: "ఎవరివద్దా సాయం పొందని దేశం వున్నదా లోకంలో? పాశ్చాత్యుల ఒత్తిడివలన మనం 'అమ్ముడు' పోయినామనీ లేక విదేశీపెట్టుబడి పెత్తనం మనమీద అధికమై పోయిందనీ అనడం అర్థంలేనిమాట. ఎరువులకోసం నాల్గవ ప్రణాళిక సమయంలో వెచ్చించేదానిలో మూడింట రెండువంతులు ప్రభుత్వ రంగంలో వుంటుంది. మొత్తం మన ప్రణాళికలోని భాగాలకన్నింటికీ వ్యయంజేసే పెట్టుబడిలో అత్యధికభాగం మనది; యితరుల పెట్టుబడి అత్యల్పమైన భాగం. కంట్రోల్ (Commanding height) మనచేతుల్లో వుంటుంది."

ఈభాగం మరింత శ్రద్ధతో గమనించ దగినది: "వుత్తరోత్తర సాయమనేది లేకుండా మనుగడ జరిగేటందుకే ఈ సమయంలో మనం సాయాన్ని పొందుతున్నాము. ఇది స్వవచన వ్యాఘాత మంటారా? కానేకాదు. రాబోవు కొన్ని సంవత్సరాలపాటు మనకు కొంతసాయం లభ్యమైతే, మనస్వయంశక్తి పెరుగుతుంది. ఒక దశాబ్దంకంటె ఎక్కువ సమయం పట్టదు-ఆ స్థితిలోకి మనం రావడానికి."

తమ రేడియోసెట్‌ద్వారా ప్రధాని ప్రసంగంలోని వివరాలను పాఠకులు విని వుంటారు. పునఃగుర్చినట్లున్నది వివరణ. సులభంగా అందరికీ మన స్థితిగతులు తెలిసేటట్లు ఆమె వల్కింది. ముఖ్యాంశాలనుమాత్రం మేమిచట ఉద్ధరించినాము.

• • •

మనస్థితి ఇట్లావుంటే, మనతో వైరం సాధించదలచిన పాక్‌వారిఅవస్థ ఎట్లుందో గమనించండి. దాని అంతూ-పొంతూ తమ మహారాజ పోషకులైన వారి దృష్టివరకూ వెళ్ళినది. 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో ఏప్రెల్ 21 న ఢాకానుంచి వచ్చిన ఒక వ్యాఖ్యలో యిట్లుందెను: 'తూర్పుపాకిస్తాన్ కోరేస్వేచ్ఛ అయూబ్ రాజ్యానికి ఒకపెద్ద రాజకీయ సంకటాన్ని తెచ్చిపెట్టింది. అబంగాళీలు తలచుకుంటే వేరొక రాజ్య స్థాపన చేసుకోగలరు; దానిని ఆపడానికి రావల్పిండికి శక్యంకాదు. పరమటినుంచి తూర్పుకు సేనలను కదిలించి తూర్పువారి వుద్యమాన్ని అణచవలెనంటే, అట్టి ప్రయాణానికి భారతప్రభుత్వపు అనుమతి అవసరం. లేదా మూడువేలమైళ్ళు సింహళం మీదుగా ఆకాశమార్గాన పోవలసివస్తుంది. అయూబ్ ప్రభుత్వపద్ధతిపై తూర్పువారి సవాలక్ష.' ఇదీ ఆ వ్యాఖ్యలోని ధోరణి.

ఆ పత్రికలోనే ఏప్రెల్ 24 న విలేఖరి టాక్స్‌నెవార్డు పంపిన వృత్తాంతంలోని అంశాలు మరింత ఆందోళనకరంగా వున్నవి. వాటిసారాంశం: పాక్ ఐక్యత కృత్రిమం. ఇస్లాం మాత్రమే బంధం. కాథలిక్ స్పెయిన్, కాథలిక్ పోలాండ్ కలిస్తే ఎంతో, ఇదీఅంతే. కాథలిక్ మతావలంబనమాత్రమే ఉభయులకు సమానమైనది. మిగిలినవన్నీ వేషభాషలు, వ్యవహారాలు, ఆలోచనలు అన్నీ భిన్నమైనవి. స్పెయినుకు-పోలాండుకు వున్న దూరంకంటె పాకిస్తాన్ పరమటి-తూర్పు సీమలకు దూరం ఎక్కువ. ఆ సీమలభేదాలకంటె వీటి భేదాలు మరింతజాస్తి. గత 18 సంవత్సరాలుగా వేధించే కాశ్మీర్ సమస్యలో తూర్పుపాకిస్తాన్ ప్రజలకు శ్రద్ధ లేదనే తెలుస్తూనేవున్నది. ఇటీవల జరిగిన సంకుల సమరంలో భారతశక్తుల ధాటికి తట్టుకోలేని నిస్సహాయస్థితి తూర్పువారికి ఏర్పడింది. ఆహారానికి, రవాణాసౌకర్యాలకూ తూర్పువారు భారతదేశంపై ఆధారపడివున్నారు. ఈ సంబంధం చాల నన్నిహితమైనది. ఆర్థిక సంకటం తూర్పున పెరిగిపోతున్నది. ఇండియాతో పాక్ ప్రభుత్వం వ్యాపారపు ఆటంకాలను సడలించకుంటే పరిస్థితి మరీ అధ్వాన్నమవుతుంది.

ఇంకా వినండి: పాశ్చాత్యులు, రష్యను సాయపడితే భారతప్రభుత్వ సహకారంతో తూర్పుపాకిస్తాన్ ఒక స్వతంత్రరాజ్యంగా వర్ధిల్లగలదు. కాని, ఈ తూర్పు సీమ లేకుండా పరమటిసీమ నిల్వగలదా! ముఖ్యమైన ఉద్యోగబృందం, సేనలో ఎక్కువ భాగం తూర్పుకు పరమటినుంచి ఎగుమతి అవుతున్నవి. పరమటి జనసంఖ్య నాలుగు కోట్ల డెబ్భైలక్షలు, తూర్పుజనాభా అయిదు కోట్ల యాభైఅయిదు లక్షలు.

పై వృత్తాంతాలు ప్రకటితమయ్యేసరికి పాక్ ఆందోళన అమితమైనది. సహజం. తన బండారం బయటపడకుండా, చైనా బూచినిచూపి, అమెరికా ప్రభుత్వాన్ని అదిరించి బెదిరించి ప్రయోజనాలను పొందవలెననే పథకం గట్టిదెబ్బ తిన్నది.

క్యూబా విషయంలో ఇట్లే పూర్వం 'న్యూయార్క్‌టైమ్స్' విలేఖరులు నిజాయితీ వృత్తాంతాన్ని పంపినారు. కాని అమెరికాలో పలుకుబడిగలవారికిగానీ, ప్రభుత్వానికిగానీ మేల్కొల్పు కాలేదు. అనుభవైకవేద్యం.

పాకిస్తాన్ విషయంలో యిప్పటికైనా నిజంతెలుసుకోక గ్రుడ్డిగా ప్రవర్తించి మనకు అపకారం కలిగిస్తే అమెరికా ఆ దెబ్బనుంచి కోలుకోడానికి ఎంతోకాలం పడుతుంది.

ఇటీవల అమెరికా శాసనసభల పరిశీలన కమిటీలముందు ప్రభుత్వ ముఖ్యులిచ్చిన సాక్ష్యములప్రకారం పాఠకావళి గమనించే వుంటుంది. మనమెంత నీతికి కట్టుబడి వున్నా, పాకిస్తాన్ ఎంతటి ఉల్లంఘనకు పూనుకున్నా, మన ఉభయులపట్ల సమానమైనదృష్టిని ప్రదర్శించడం ద్యోతకమైనది. ఇది అమెరికాకు ఆత్మహత్యా సదృశం.

ఒకరి దయాదాక్షిణ్యాలమీద మనమిక ఆధారపడదలచుకోలేదు. అమెరికాగానీ, రష్యాగానీ వాస్తవిక పరిస్థితులను గమనించక మనల్నీ, పాక్‌వారినీ 'సమదృష్టి'తో వీక్షించే ప్రయత్నంజేస్తే, ఆ రాజ్యాల వివక్షిత్వమే వెల్లడవుతుంది. అంతకుమించి మనకేమీ భయంలేదు.

అమెరికన్లనుగానీ, రష్యన్లనుగానీ తృణీకరించరాదు. కాని వారు సంపూర్ణంగా విశ్వసించదగినవారు కారని తేలింది. వారి బాధలు నన్నూరు! వారిని మనం దూషించరాదు. మనం జాగ్రత్తగా ప్రవర్తించుకోవలెను.

అంతకంటె ఎక్కువ జాగరూకతతో మన దేశంలోని అమెరికన్లను, రష్యన్లను, వీరి ప్రచారాలను, ఆహుయిత్వాలను ఒక కంట కనిపెట్టి వుండవలెను. ప్రజాభిప్రాయాన్ని కలుషితంజేసి, వంకరటింకరగా దానిని త్రిప్పించే వీరిచర్యలకు విరుగుడు కావలెను.

ఇందిరాగాంధి ప్రసంగం యిందుకు నాందీప్రస్తావన అనుకోండి. కాని, ఈ ప్రభావం మరుగున పడకుండా వుండడానికిగాను కొంతకాలంపాటు కామరాజ్ బహిరంగ సభలను ఆపుజేయించడం కాంగ్రెస్ మహాసంస్థకు మంచిది.

పద్దెనిమిదివేల కోట్ల రూపాయలను అభివృద్ధికొరకు వెచ్చించి ధనస్వాములైనవారు వాటిని కొల్లగొట్టక తింటూవుంటే అడ్డపడని ప్రభుత్వం లేక సంస్థ యికమీద సోషలిజం తెస్తుందని, ఆ కొల్లగొట్టినవారే కాంగ్రెసును ఆక్షేపించేవారని ప్రబోధిస్తూ వుంటే, దీనికి ఇందిరాగాంధి వివరణకూ పొత్తుకుదురుతుందా?

కాంగ్రెస్ సంస్థ, కాంగ్రెస్‌ప్రభుత్వం సాధించిన మహకార్యాలు - మున్ముందు ఎందుచేత ప్రజలు కాంగ్రెసును విశ్వసించవలసింది-తెల్పే అంశాలను గురించి, ఒక పర్యాయం ప్రభుత్వ ముఖ్యలు, సంస్థ కరివతి కలిసి మాట్లాడుకుంటే మంచిది.

కాంగ్రెసును ఆక్షేపించేవారు, కాంగ్రెసును విరోధించే పక్షాలవారు ఎంతటి అవకాశవాదులో-అమేరకే కాంగ్రెస్‌సంస్థ ప్రయోజకురాలై వున్నదని పక్కేతోరణి ఆత్మవిశ్వాసంగల రాజకీయపక్షం వల్కవలసిన పద్ధతికాదు.

ఇంటిగుట్టును రచ్చకీడ్చి, జనప్పటికీ విశ్వాసాన్ని పీడకండి-అని పలకడంలోని విశిష్టత మాకు బోధపడడంలేదు.

ఎన్నికలు సమీపించేకొలదీ, నాయకులంతా కూడబలుక్కొని సంస్థను పదిలంచేస్తారని ఆశింతాం.

—

లోకసంచారి

(3 వ పేజీ తరువాయి)

చక్కదిద్దడం 2) ప్రయివేట్ పెట్టుబడికి ప్రోత్సాహమివ్వడం 3) దిగుమతులపై నిర్బంధాలను సడలించడం 4) మన రూపాయ విలువను తగ్గించడం.

ఇందులో మొదటి మూడంశములు నమ్మతమైనవి. కాని, నాల్గవది సాధ్యం కాదు. నాల్గవది అమలుజరిగితే మనబాకీలు మొత్తం విపరీతంగా పెరుగుతుంది. మన అంతరంగిక ధరవరలు హెచ్చిపోతవి. ఇటువంటి పరిస్థితి మన ఋణదాతలకు మాత్రం ఉపయోగమా?

ఇంతకూ మన ధ్యేయం? అమెరికాలో ఇందిరాగాంధి మన సంకల్పాన్ని స్పష్టీకరించి వచ్చింది: "రాబోవు పది, పన్నెండేండ్లలో పూర్తిగా స్వయం శక్తివంతం గావలెనని భారతప్రజల సంకల్పం. మా నాల్గవ ప్రణాళిక ఈ మార్గంలో ఒకపెద్ద మైలురాయి. ఈసమయం చాలక్లిష్టమైది."

ఈ సమయంలో మనకు సాయపడిందే గొప్ప. యక్షప్రశ్నలువేసి మనలను యిరుకున పడవేస్తే, మనకంటె యెక్కువ నష్టాన్ని ప్రశ్నలువేసేవారు పొందబోతారు.

మనమీద కత్తిదూసి చైనా,పాక్‌సీమలు కాపుకున్న కౌరవ-నరవ మనకు సంకట సమయంలో సాయంజేయడానికి తివ్పలు పెట్టేవారు కాపుకుంటారు. ఎవరైనా మన కొరకే. నిండా మునిగినవానికి చలి ఎక్కడిది?

• • •

చైనా అటకట్టించడానికి మనకన్ని విధాలా సాయపడడానికి తాను సంసిద్ధంగా వున్నట్లు మలేషియా ప్రకటించింది. ఇండోనీషియాలోని చైనావారే చైనా కార్యాలయాలను మూతవేయిస్తున్నారు. చైనా పట్ల ద్వేషం విపరీతమై కమ్యూనిస్టుసీమ అనగానే వైరుధ్యం పొంగివచ్చేట్లయినది. రష్యారాయబార కార్యాలయంవారు రెనిజా జీవన వృత్తాంతాన్ని చిత్రంలో చూపించదలచిన సంగతి తెలియగానే 'బంద్‌కరో!' హుకూమత్ జారీఅనది. ఆజ్ఞవెంటనే అమలు జరిగింది.

చైనానూ, కమ్యూనిష్టులనూ, కమ్యూనిజాన్ని, కమ్యూనిస్ట్ రాజ్యాలనూ ద్వేషించే గుంపుల జబర్దస్తీ ఇండోనీషియాలో ప్రభుత్వంచేస్తున్నది.

ఆఖరుకు సుకర్ణాయ గొప్పతనమేమిటి? అనే ప్రశ్నకూడా వుత్పన్నమైనదట.

అలీనంగా ఇండోనీషియా వుండబో పెంద న్నాడుగాని, అల్లకల్లోలం మాత్రం ఆగలేదు.

• • •

పాకిస్తాన్‌తో చైనా దేశలు కల్పినట్లు తెలిసినతర్వాతకూడా తమదేశంనుంచి పాక్‌సీమకు విలిటరీసాయం వెళ్లకూడదని కొందరు ప్రముఖులు అమెరికా 'రాజ్యసభ'లో వెల్లడించారు. చైనాలో, రష్యాలో రహస్యంగా జరిగే సంగతులు కనిపెట్టే అమెరికా స్టేషన్లను పాక్ ప్రభుత్వం నిలుపుదల చేయించింది. సాయానికి ప్రతిఫలం!

చైనా మూడవ అటంబాంబును ప్రేల్చినట్లు అమెరికా గూఢచారులకు తెలిసింది. మనమూ (ఇండియా) మరికొన్ని దేశాలు అణుశస్త్రాలను చేయగలస్థితిలో వున్నట్లు కూడా వారికి తెలిసిందట. ఇతరులు మనకు బోధించేవరకు మనం అటంబాంబులు చేయము కాబోలు!

అమెరికా గూఢచారుల రూపం మారింది. ఆకాశమార్గాన విహరించే విమానాలు లేక ఉపగ్రహాలు కొన్ని రష్యాలోని అంతరంగిక వ్యవహారాలు తెలుసుకుని అమెరికాలోని తమ అధికార్లకు తెలియచేస్తూవుంటవి. కోసిగిన్ తన కార్ డ్రయివర్‌తో మాట్లాడిన వైనంకూడా ఈ 'గ్రహాలకు' తెలిసిపోతుందట.

• • •

దక్షిణ వియత్‌నాంలో కాథలిక్కులు విజృంభించారు. లక్షలమందిని పోరాటానికి అర్పిస్తానని ఒక నాయకుడన్నాడు. బౌద్ధులు ఎన్నికలు జరిపించి కాథలిక్ 'కై' ప్రభుత్వాన్ని దించవలెనని సంకల్పించి సంతోషిస్తున్నారు! - అది అసంభవం!- అని ఆ నాయకుడన్నాడు.

బౌద్ధులు తమలో మితవాదులైన వారిమీద కోపంగావున్నారు. అల్లరులు, ఆవేశాలు, అహుయిత్వాలు వద్దని మితవాదుల మతం. ప్రభుత్వంలో సహజంగా మార్పు వచ్చేవరకు కై ప్రభుత్వాన్ని, అమెరికా సేనల స్థావరాన్ని మితవాదులు బలపరుస్తారు. ఆపార్టీ నాయకుణ్ణి హత్యచేశారని, యిది వ్రాసేసమయంలో, తెలియవచ్చింది. అసలుకు, అమెరికా విరోధులు సాధించలేనిపనిని, విహితులచర్యలే సాధిస్తాయా?-అమెరికాసేనలు తరలిపోవునా అని ఏప్రిల్ 22 'హిమ్మత్'లో వ్యాఖ్యానించారు. 'హిమ్మత్'లో యిట్టి వ్రాత నిజంగా హిమ్మత్ (సాహసమే) అనుకోండి.

వియత్‌నాం రంగంలో అమెరికా యుద్ధ విమానాలకు, రష్యా యుద్ధ విమానాలకు అక్కడక్కడ ఘర్షణ జరిగింది. ఈ పరిణామం విషమం. త్వరలో యిది ఆగిపోవాలె. లేకుంటే వియత్‌నాం కాంగో కాదు గదా మరొక స్పెయిన్ కాగల అవకాశం కూడా వున్నది.

ఉత్తర వియత్‌నాం సంధికి సమాధానం పంపడం ఆలస్యం చేసినకొలదీ, చాలభాగం అమెరికా బాంబర్ విమానాల తాకిడికి విధ్వంసమైపోతుంది.

ఇంతలో పిల్వాని పేరంటాల ప్రఖ్యాతి గలమన థాంట్‌థాయ్ వియత్‌నాంరంగంలోని వారికందరికీ హితబోధచేశారు. ఆరంగంలోని సూత్రధారులలో ఒకరీ జరానలో వున్నారుగనుక ప్రపంచసంస్థ వెలుపలనే జినీవా అగ్రిమెంటుప్రకారం పరిష్కరించుకోవలసిందని అందరికీ ఉచితమైన సలహాయిచ్చినాడు. యుద్ధవిరమణకై లానింతకు పూర్వం చెప్పిన షరతులనే వల్లించినాడు.

• • •

రోడీసియా - బ్రిటిష్ ప్రభుత్వం రాజీపడినవట. ఇయాన్ స్మిత్తును విల్సన్ పంచుకవచ్చినాడని మనం భావించవలెనా? లేక స్మిత్తువార పగటివేషాంలో యిది సర్దికొత్తదా?

దక్షిణాఫ్రికాలో రొడిసియా ఐదవ రాష్ట్రం అవుతుందని అన్నారుగదా? ఇంతలో ఈమార్పా? నిజం నింకుముందుగాని తెలియదు.

——



కొత్తరకం పెసర

బీహార్‌లోని వుత్తరప్రాంతాల రైతులు ఎన్. పి. 28 రకం పెసలను ఎక్కువగా వండిస్తున్నారు. దీనికి ముఖ్యమైన కారణాలు రెండువున్నాయి. ఇది అన్ని ఇతర రకాలకంటె కూడా ఎక్కువ దిగుబడినిస్తుంది. (అనగా 12 నుండి 20 శాతము వరకూ). అంతేకాకుండా ఇది ఇతర పెసర రకాలకంటె బాగా వుడుతుంది.

ఎన్. పి. 28 రకం సుమారు 75 రోజులకు వంటకు వస్తుంది. ఇది గుత్తులు గుత్తులుగా 2 నుండి 3 అంగుళముల పొడవుగల కాయలను ఇస్తుంది. ఈ కాయలలోని గింజలు మెరుపులీనుతూ ఆకుపచ్చని రంగులో వుంటాయి. వీటిలోపప్పు, అనిజ లవణాలశాతము ఎక్కువగా వుంటుంది.

ఉత్తర బీహార్‌లో వండే కాయధాన్యాలలో పెసలు ముఖ్యమైనవి. దీనిని సాధారణముగా మార్చి నెలలో వరిని చల్లిన తరువాత చల్లుతారు. వర్షాలు వడకముందే కోస్తారు. ముందుగానే ఇది కోతకు రావడం వల్ల తిరిగి రెండవపర్యాయం మరల వరి చల్లడానికి వీలుగా వుంటుంది. ఎక్కువ వర్షాలు పెసరపంటకు మంచివికావు.

ఉత్తర బీహార్ ప్రాంతాల రైతులు ఇంత వరకూ తక్కువ దిగుబడినిచ్చే పెసర రకాన్ని కొంచెం తక్కువరకం పెసలను వండించేవారు. బాగా ఎక్కువగావంటనిచ్చే రకాన్ని రైతులకు నూదించేందుకు బొటానికల్ సబ్‌స్టేషన్-పూసావారు తమ వరి శోధనలద్వారా మేలురకపు పెసరరకాన్ని నూదించారు. అవిః ఎఆ. పి. 23, 28, 31, 35, 36 (ఐ. ఎ. ఆర్. ఐ.) రకాలు, లక్నో రకం-1 (యు. పి. రకం), బైరామంగ్ బి. రకం-781 (బొంబాయిరకం) బీహార్ రకం-1 (బీహార్ రకం).

ఎఆ. పి.-23 రకం అన్నిరకాలకంటే నాణ్యమైనది. అందుచేత ఈరకం ఉత్తర బీహార్ పరిస్థితులకు బాగా తగినది.

ఎఆ. పి. 28 రకం విత్తనాలు బాల ఆకర్షణీయంగానూ, ఆకుపచ్చ రంగులో మెరుస్తూ మధ్యరకం సైజులో వుంటాయి. పప్పు శాతము అధికంగా వుంటుంది (85 నుండి 90 వరకూ), అనిజ లవణాలు 23.8 శాతం వుంటాయి, వంటవిషయంలో యితర పప్పులకంటే తొందరగా వుడుకుతుంది.

(ఎఆ. పి. 28 రకం విత్తనాలు) ఈ రకం పెసరవిత్తనాలను ఈ క్రింది వారికి వ్రాసి తెప్పించుకోవలెను.

సూపరింటెండెంట్,
బొటానికల్ సబ్‌స్టేషన్,
పూసా, బీహార్.

—[ఎ. ఐ. ఎస్.].

——

తక్కువపంటలకు సమాధానం...

మనదేశములో ఎకరానికి నగటురాబడి ఎంతో తక్కువఅని మన వ్యవసాయశాస్త్ర విద్యార్థులు పదేపదే అంటాండటం మనం వింటుండాము. దీనికితోడు యూరపీదేశాలలోను, జపాన్‌లోను వండేవంట ఎంతో ఎక్కువ అని అదేశాలను అకాశానికి ఎత్తి మాట్లాడుతూండటంకూడా మనం వింటున్నాము. దీనికి కారణం జపాన్‌దేశపు వ్యవసాయదారులు మనదేశములోని అనేక రాష్ట్రాల వ్యవసాయదారులకంటె తెలివైన వారు కావడమూకాదు; ఇంతకంటె ఎక్కువ కష్టించి పనిచేసేవారూకాదు. జపాన్ దేశములో 15,00000 టన్నుల నత్రజని ఉత్పత్తి చేస్తున్నారు, అనగా జనాభానంఖ్యతో పోల్చిచూస్తే 15 కిలో గ్రాముల నత్రజని తయారవుతూందన్న మాట. అదే విధముగా మనదేశములో కూడ నత్రజని ఎరువులను మనంకూడా ఉత్పత్తి చేయగలిగితే అంతకంటెకూడా ఎక్కువ వంటలను వండించవచ్చును.

ఈ పరిస్థితి మారాలంటే మనం రసాయనికపు పెరువుల అధికోత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసి వుంటుంది. ఈ క్లిష్ట సమస్యా పరిష్కారానికి నత్రజని, కాన్వరం, పొటాషియం (ఎన్. పి. కె) ఎరువులను నిరపడినంతగా ఉత్పత్తి చేయడం ఒక్కటేమార్గం. మనశ్శాంతాన్యాలకు కావలసిన ఈ ఎరువులు ఎవ్వరైతే మనం ఉత్పత్తి చేయగలుగుతామో ఆరోజున మన ఆహారసమస్యా పరిష్కారానికి నరియైన మార్గాన్ని కనుగొనినవారమౌతాము.

(ఎ. ఐ. ఎస్.)

——



(7వ పేజీ తరువాయి)

నటించింది. ముఖ్యంగా పోలీసుస్టేషనులో పిచ్చిదానిగా అమెనటన మంచి హాస్యాన్ని గుప్పించింది. ప్రతిభావంతమైన అమెనటన చూచి యింకా వదికాలాలపాటు యామె తెరపైకనుపిస్తూవుంటెబాగుండును/.పిస్తూవుంది. కాని, పైనుంచిక్రిందకి ఒకేవరిధిలో పీపాలావున్న అమె ఆకారం చూడబుద్ధి లేక, త్వరగా యామె సినిమారంగానికి న్వస్తిచెప్తే బాగుండునేమోననిపిస్తూవుంది.

'నవరాత్రి'చిత్రమంతా నాగేశ్వరరావు, సావిత్రులకే అంకితమైపోయింది. చిత్రమంతా వీరిద్దరేకనుపిస్తారు. అక్కడక్కడా వినుగనిపించినా, తెలుగు ప్రేక్షకులకు నహనం ఎక్కువకాబట్టి, నరివుచ్చుకొని చిత్రాన్ని చూస్తూవున్నారు.

పిద్యానువత్రిలో అదవాళ్ల పిచ్చిచేష్టలు వినుగ్గానేవుంది. ఎక్కువసేపు చూపటం వల్లనేమో. అదేవిధంగా, పీధిభాగవతం గూడా వినుగెత్తించింది. అనలు రాధ ఐ. పి. వరకు చదువుకున్న అమ్మాయి. పెండ్లిచూపులకు వస్తున్నారంటేనే ఇంట్లో నుంచి పారిపోవటం అనహజంగావుంది. ఇంట్లోనుంది పారిపోయిన చదువుకున్న అమ్మాయి, కొన్నిచోట్ల, పల్లెటూరు అమాయకపు అమ్మాయిలా ప్రవర్తించి దిక్కుల్లో పడిపోతుంది. ముఖ్యంగా భోగందాని యింటివద్ద. ఇదీ అనహజంగానే వుంది. అదీగాక, అమె కొన్నిచోట్ల, తాను కట్టుకున్నగుడ్డలు మారుస్తుంది. అవి యెలా వచ్చాయో అర్థంకాదు. ముఖ్యంగా, పల్లెటూరు చేరుకున్నప్పుడు కువ్వనురువుడు దగ్గర చీరమార్చివస్తుంది. చిత్రం చివరన మగవేషంలో మంది 'బ్వీడ్' దుస్తులు, చలవఅద్దాలు, నెత్తికిటోపి వస్తాయి.


రాధపాత్రలో ఏదో పెద్దలోపం కనుపిస్తూవుంది. ఎనిమిది రాత్రులలో తాను కలునుకున్న వ్యక్తులు, చాలవరకు అమెకు సితిని బోధిస్తారు. స్త్రీ ఒంటరిగా యిల్లు వదలకూడదని, కన్నతండ్రిమీద ప్రేమ వుండాలని,తండ్రిమాటజవదాటకూడదనేవి. అవి విన్నప్పుడంతా అమె మనస్సులో బాధపడుతుంది. పినంబంధమూలేని కుష్ఠువ్యాధి సుందరరామయ్యను ఓదారుస్తుంది. డాక్టరు దగ్గరకు చేరుస్తుంది. సుందరరామయ్య ఉప్పువులునులుతిని దదువుకున్న అడాస్టిరు సుందరరామయ్యను తన తండ్రికన్నా ఎక్కువగా ఆదరించటం చూస్తుంది ఈ ఆదర్శాలంతా చూపటం, రాధలో మార్పువచ్చి మరలా తన తండ్రిని చేరుకునేందుకే! అలా కానప్పుడు ఆపాత్ర చిత్రణ లోపభూయిష్ఠమైనదనేచెప్పాలి. కాని చిత్రం చివరన రాధ తన తండ్రిదగ్గరకుపోదు. నేరుగా తాను ప్రేమించిన వేణుగోపాలరావు దగ్గరకుపోతుంది. యిది పెద్దలోపంగానేవుంది.

నుందరరామయ్య, భయంకరమైన కుష్ఠురోగంతో బాధపడుతుంటాడు. కాని రాధ పెండ్లిరోజు మామూలు మనిషిలా పెండ్లిపీటలపైకివస్తాడు అంతలోనె అంత పెద్ద కుష్ఠురోగం అంత చక్కగా పోతుందా! అనహజం.

నంగీతం బాగుంది. ''చెప్పనా కథ చెప్పనా'' అన్నపాట వినసొంపుగావుంది. ముళ్ళపూడి వెంకటరమణ మాటలు అక్కడక్కడా బాగున్నాయి.

నాగేశ్వరరావు, సావిత్రి నటనావ్రతి కనుచూపే చిత్రం. 'నవరాత్రి' పీరిద్దరిని ఉత్తమనటనటలోనం మనం యీ చిత్రాన్ని చూడాలి. మరింక ఏమీ ఎక్కువగా యిందులో ఆశించకూడదు.

——



న్యాయమూర్తులబదలీ

ఒంగోలు ప్రిన్సిపల్ సబ్‌జడ్జి శ్రీ ఎం. వి. హకీం, మరో న్యాయమూర్తి శ్రీ అలంకారగారలు శ్రీకాకుళం, కర్నూలులకు బదలీ అయిన సందర్భంలో స్థానిక న్యాయవాదసంఘంవారు ఘనమైన వీడ్కోలు సన్మానం జరిపారు. శ్రీ నవులూరి శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు. 45 మంది న్యాయవాదులు హాజరైనారు.

పదిహేనుమంది న్యాయవాదులు మాట్లాడారు. సాధారణంగా నన్తాపసభల్లో పొగడ్తలతప్ప, విమర్శలు అప్రియ భాషణలు వుండవు. కాని ఈ సభలోమాత్రం ప్రశంసలతోపాటు, లోటుపాట్లు కూడా ఎత్తిచూపడం విశేషం. ఈ విషయంలో నిష్పాక్షిక నిర్మాణాత్మక పరిశీలనోపన్యాసాలుచేసిన న్యాయవాదులు; వారి సలహాలను, సూచనలను సహృదయంతో స్వీకరించిన న్యాయమూర్తులు అభినందనీయులు.

శ్రీయుతులు చిల్లర భవానీశంకరరావు, నల్లమల్లి శ్రీనివాసులు, గంజాం శేషగిరిరావు, ఇలింద్ర సాంబమూర్తి, గుర్రం నత్యనారాయణస్వామి, బొమ్మరాజు అంజనేయులు, గుర్రం ప్రకాశరావు, యడవల్లి శ్రీధరరావు, కరవది వెంకటేశ్వర్లు, మైనంపాటి వెంకటేశ్వరరావు, నాగిశెట్టి రంగారావు, గాదంశెట్టి నత్యనారాయణ, మంత్రి శివరామకృష్ణయ్య, శ్రీరాముల శ్రీనివాసరావుగారలు సభలో మాట్లాడారు.

దైవచింతన, మంచిమనస్సు, నిరాడంబరత, స్నేహపాత్రత, దయార్ద్రత, కారుణ్యం, న్యాయవాదులపట్ల గౌరవభావం, ఓర్పు, నిదానము, కోపములేమి, శ్రీ హకీంగారి విశిష్టగుణాలని వక్తలందరూ బహుముఖాలుగా శ్లాఘించారు. ప్రశంసలతోపాటు కొందరు లోపాలనుకూడా ఎత్తిచూపారు. మరీవుదారంగా వుండకూడదని; మాటల కాఠిన్యత తగ్గించుకోవాలని; కోర్టులో హుందాగా వుండాలని, పార్టీలను ఎక్కువగా రానివ్వకూడదని; కోర్టుతీసిన తర్వాత ట్రయిల్ కేసులుమాత్రం తీసుకొని, తక్కినవారిని సాయంకాలం వరకు వేచివుండేట్లు చేయడం పార్టీలకు-న్యాయవాదులకు ఎసౌకర్యమని కొందరు న్యాయవాదులు వెలిబుచ్చారు. శ్రీ హకీం హైకోర్టుజడ్జి కావాలనే ఆకాంక్షనుకూడా వెలిబుచ్చారు. శ్రీ హకీంగారు అపూర్వంగా తనను సన్మానించినందుకు ధన్యవాదములు చెప్పి; తనలోని లోటుపాట్లను ఒప్పుకుంటూ, వాటిని సవరించుకోగలనని చెప్పారు.

శ్రీ అలంకారాచార్యులుగారికూడా సమానమైన ప్రశంసావాక్యాలు కురిపించబడినవి. వారు కృతజ్ఞతలు చెల్లించారు.

రెండు కొత్త బస్సులు

ఒంగోలునుండి కందుకూరుకు ఉదయం 8-45కు ఒకబస్సు, రాత్రి 7గంటలకుమరో బస్సు క్రొత్తగా వేయబడినది. కందుకూరు నుండికూడా ఒంగోలుకు ఒక వైట్‌బోల్టు బస్సు వేయబడింది. ఈ సౌకర్యాలు ప్రయాణీకులకు అత్యంతసౌకర్యాన్నికూర్చగలదు.

ఒంగోలునుండి తిరువతికికూడా వేరుగా ఒకబస్సు వేయడం అవసరం. తిరువతి, చిత్తూరు ప్రయాణీకులకు ఒంగోలులో రిజర్వేషన్ సౌకర్యంకూడా ముఖ్యం. ఆర్. టి సి. వారు ఈ సౌకర్యాలనుకూడా కల్పించగలరని ఆశిస్తాము.

——

రాజమండ్రి మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

E.P. 73 of 66. O.S. 157 of 64.

తమ్మిన నాగభూషణం — రాజమండ్రి ... —డిక్రీహోల్డరు.

నుంకవల్లి రాయుడు వగైరాలు - సాక్షి, లోక్తేరు —జెడ్జిమెంటు డెబ్టర్స్.

పై నెంబరు దావాలో 1 to 4 వ్యక్తివాదులు తూ రాజమండ్రి తూ యెర్రేడు గ్రామం తూ ఖిరాయితీమెరక భూమా సర్వె నెం. 280/1 రు, యు 4-08 సెంట్లు లో వుత్తరంవైపు యు 2-07 సెంట్లు.

(2) ఖిలో గ్రామం తూ ఖిరాయితీ మెరక నె. 279/1 రు, భూమా యి 1-74 సెంట్లున్నూ డిక్రీకాకిక్రింద 31-5-1966 తేది వగలు 10 గంటలు లగాయతు బహిరంగమైన యాలము ప్రైకోర్టువారివలన చేయబడును. గాన కావలసినవారు వేలం పాడుకొనవచ్చునని యిందుమూలముగా తెలియజేయడమైనది. యిందుకు కావలసిన నంతాయిషీ మాఆఫీసులో తెలుపబడును.

— పి. వెంకటేశ్వరరావు. అడ్వకేట్.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

Sc. 462 of 62. E. P. 716 of 65.

వేదాంతం నరశింహాచార్యులు —వాది.

అసూరి వెంకటశేషాచార్యులు—ప్రతివాది.

గుంటూరు డిస్ట్రిక్టు, హరిశ్చంద్రపురం గ్రామంలోని వ్యతివాదికాలాకు ఉమ్మడియు వేలము కావలసిన అస్తిః- ఫి. నె. 20 రు, యు 12-99 ట్టు దిబ్బమేత యు 10-99 సెంట్లు తూమిమీ హద్దులుః- [తూ] లంకా వారి మాన్యంహద్దు [ద] బోడనపల్లి రంగమ్మ వగైరాల తూమిహద్దు [ప] నర్సారు డొంక [వు] శ్రీ వెంకటేశ్వర స్వామివారి మాన్యం. యీ హద్దులలోని యు 10-99 సెంట్లు శేరీమెరక తూమి.

1-1-53 to 30-11-65 వరకుగల జమాకంబ్రాకెన్సు దాఖలు చేయడమైనది. అ నర్టిపికెట్టు దాఖలా 2-5-1964 తేదిన కోడూరు వెంకటప్పనేర ప్రతివాది వ్యాయబడిన సెటిల్‌మెంటు దస్తావేజులు లో బడియాలము కావలెను. పై కోర్టువారు నిర్ణయించిన ధర రూ. 1000/- లు.

వేలము 13-6-66 తేది.

—నండూరి నరశింహాచార్యులు, వాది అడ్వకేటు.

బందరు మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

S. C. No. 7 of 1966:

కుంచం సోములు —వాది.

గుత్తికొండ వెంకటరత్నం —ప్రతివాది.

యీ నెంబరులోని ప్రతివాదికి దావా నోటీసునిమిత్తం 18-6-66 తేదికి వాయిదా అయియున్నది. గాన అజ్ఞాపణలున్న ఎడల పై కోర్టులో నెదరుతేది వగలు 11 గంటకు హాజరై తెలియవర్చుకోవలెను.

—బొర్రా వెంకటస్వామి—అడ్వకేటు.

SULLURPET PANCHAYAT WANTED CLERK

Applications are invited for the post of clerk in scale Rs. 70—2—100. plus usual allowances to Sullurpet Grama Panchayat office upto 12—5—66 The qualifications prescribed for the said post is a pass in S. S. L. C. or on equivalent examination, The candidates who have passed Type Lower examination are prefered The candidate should not have more than 30 years age. The applications should be submitted through Employment Exchange Nellore with certificates of qualification, age duly attested by any gazetted officer. Applications received after the prescribed date will not be considered. the candidate should deposit Rs. 100 cash at the time of oppointmet.

—S. Ramakrishna,
Executive offficer,
Sullurpet Grama panchyat.

కోవూరు మునసబు మెజస్ట్రేటువారి కోర్టులో

E. P. 11 of 66 So 224 of 60.

తూమాటి రామలింగారెడ్డి —వాది.

పశాల వీరారెడ్డి —ప్రతివాది.

ఇందుక్రింది వివరించిన ప్రతివాది తూ స్థిరాస్తిని ప్రైకోర్టువారి యెదుట 31-5-66 తేదిన బహిరంగముగా యాలము చేయబడును. గాన పాటదారులు వచ్చి పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలుః- కోవూరు నబురిజిస్టరులో చేరిన గండవరం గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవము గలిగిన యిల్లు-ఖాళీ స్థలముకు హద్దులుః- [తూ] రాజవీధి [ద] మన్నేవల్లి వెంకటనరశింహయ్య స్వంత గోడ [వ] ప్రతివాదుల యింటిగోడకాలు [వు] గోతం సుందరరామిరెడ్డి స్వంతగోడ కొంతవరకు - ప్రతివాదుల స్వంత గోడ. ఈలోని 33 అంకణముల స్థలంయున్నూ, ఇందులోవున్న 3 అంకణముల పూరియిల్లు ఒకటిన్నీ, 2 అంకణముల పూరివపారాయున్నూ నర్కారుపాట రు. 400/-

—టి. రామమూర్తి, అడ్వకేటు.

కోవూరు మునసబు మెజస్ట్రేటువారి కోర్టులో

E. P. No. 57 of 1966.

N. O. S. No. 26 of 1963.

గొట్టిపాటి శేషయ్యనాయుడు —వాది.

పెనుమల్లి వీరారెడ్డి —ప్రతివాది.

యిందుక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా వ్యతివాది తాలూకు స్థిరాస్తిని ప్రైకోర్టువారివల్ల 30-5-1966 తేదిన బహిరంగముగా యాలము చేయబడును. గాన పాటదార్లు పాటలు పెట్టుకొనవచ్చును.

— షెడ్యూలు —

కోవూరు తాలూకా, వంగల్లు గ్రామములో వ్యతివాదికి హక్కు అనుభవముగల కోరుమెట్ట నెం. 1 రు వట్టా దాఖలా సర్వే నెం. 824 రు, యి 31-23 ట్లులో బహిణముప్పాక యు 15-62½ సెంట్లు, తిస్తు రూ. 21-20 పైనలుగల తూమికి హద్దులుః [తూ] డొంక [ద] చేవూరు సుబ్బారెడ్డి, శేషూరు పెంచలురెడ్డి వగైరాలు [వ] పెనుబల్లి తిమ్మేశ్వరరెడ్డి తూమి [వు] ఈ నెంబరులో నగం దామాషా పర్వతారెడ్డి వెంకటరమణారెడ్డిరూపు. ఈలోని యు 15-62½ సెంట్లు. నర్కారుపాట రూ. 7500/-

—టి. రామమూర్తి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.



కనిగిరికి నీరువస్తే కావలి, కందుకూరులకు కూడా వచ్చినట్లే!

కావలి చిత్రపటావిష్కరణ సభలో శ్రీ చెంచురామానాయుడు ప్రకటన

1వ తేది కావలి జిల్లాపరిషత్తుహైస్కూలు వార్షికోత్సవంతోపాటు, పాఠశాల పాత విద్యార్థి మంత్రి శ్రీ నలపాటి చెంచురామానాయుడుగారి చిత్రపటావిష్కరణం జరిగింది. నాయుడుగారుకూడా శోభాయమానంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ శ్రీరామగిరి రామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ మామిడిపూడి రామకృష్ణ ఐ. ఎ. ఎస్., డాక్టరు కె. సచ్చిదానందం ప్రభృతి పాత విద్యార్థులు 300 మంది సమావేశానికి విచ్చేశారు. హెడ్మాస్టరు శ్రీ ఎస్. నీలకంఠరావుగారు అహూతులకు



స్వాగతంచెప్తూ, స్కూలు పాతవిద్యార్థి అయిన శ్రీ చెంచురామానాయుడుగారి చిత్రపటావిష్కరణం పాత విద్యార్థియైన తన హయాంలో జరగడం తనకు గర్వకారణమన్నారు. సభాధ్యక్షుడు శ్రీ రామమూర్తి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ నాయుడుగారి గుణగణాలను, శీలాన్ని పొగడుతూ, నీతి నిజాయితీగల రాజకీయ నాయకులలో నాయుడుగారు ఆదర్శప్రాయులన్నారు.

జి. ప. ఛైర్మను శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు రూపపటాన్ని ఆవిష్కరిస్తూ నాయుడుగారు అజాతశత్రువని, న్యాయశీలి అని, అందువల్లనే 1952 ఎన్నికలలో బడాబడా నాయకులు బోల్తాకొట్టగా, నాయుడుగారు ఘనవిజయం పొందారని పేర్కొన్నారు. నాయుడుగారు ఎప్పుడు ఎక్కడ పోటీచేసినా జయం ఖాయమన్నారు.

రిటైర్డుజీవరు శ్రీ ఆర్. శ్రీనివాసరావు నాయుడుగారి విద్యార్థిదశను, హాస్టల్ వార్డనుగా నాయుడుగారు గడించిన పేరు ప్రతిష్ఠలను వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులపక్షంగా ఆంధ్ర-ఆంగ్లాల్లో, గద్యపద్యరూపంగా సన్మానపత్రాలు సమర్పింపబడినవి. నాయుడుగారు దుశ్శాలువతో సన్మానింపబడినారు.

శ్రీ చెంచురామానాయుడుగారు సన్మానానికి కృతజ్ఞతవెలిబుచ్చుతూ, నెల్లూరుజిల్లాలో కావలి హైస్కూలు చరిత్రగలిగినదన్నారు. ఇక్కడ మొదటినుండి సమర్థులైన హెడ్మాస్టర్లు వుంటున్నందున క్రమశిక్షణలో విశిష్టతనుపొందినదన్నారు. 30 సంవత్సరాలక్రితం తాను చదువుకున్న స్కూలును సందర్శించే భాగ్యం కలిగినందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆరేళ్ళనాడు శంకుస్థాపన జరిగిన కావలి కాల్వ నాల్గవ ప్రణాళికలోనైనా చేర్చబడుటకు ప్రజలు తీవ్రకృషి చేసుకోవలసి వున్నదని హెచ్చరించారు.

కావలి మున్సిపాలిటీ అయిపోయిందని, మంచినీటిపథకం పోయిందనే అపోహలు కొందరు కల్గిస్తున్నారని, అది సత్యదూరమనిచెప్తూ, వాటిని విశ్వసించవద్దని నాయుడుగారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రప్రభుత్వం పదివేల జనాభా కు మించిన ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా పరిగణించి, రూరల్ వాటర్స్కీము అమలు పరచుటకు వీలుకాదన్నారని; ఇప్పుడు మంచినీటిపథకాలకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చెరి నాల్గవవంతు భరించగలవని, మిగత సగం మున్సిపాలిటీలు ఋణంద్వారా స్కీములు అమలు పరచుకోవాలని నిర్దేశించబడిందని చెప్తూ, దేనికైనా కాలంకలసిరావాలని చెప్పారు. కనిగిరి మంచినీటి పథకానికి శంకుస్థాపన జరిగిందని కావలి పౌరులు అసంతృప్తి చెందనవసరం లేదంటూ కనిగిరికి నీరువస్తే కావలి, కందుకూరులకు కూడా వచ్చినట్లేనని నమ్మండి అని నాయుడుగారు గట్టిగా చెప్పారు. ఎప్పుడూ వివాదరహితంగా, విమర్శారహితంగా, సౌమ్యంగా మాట్లాడే నాయుడుగారు వేడివేడిగా భాషించడం ప్రతి ఒక్కరిదృష్టిని ఆకర్షించింది.

శ్రీ నీలకంఠరావుగారు వందన సమర్పణంచేస్తూ, పాఠశాల ఏడవఫారంలో ప్రథములుగా పుత్తీర్ణులయ్యే బాలబాలికలకు బహుమతు లొసగుటకు ఒకనిధిని ఏర్పాటు చేయదలచామని, దానికి పాత విద్యార్థులు సహాయపడవలసిందని విజ్ఞప్తి చేయగా; వెంటనే డాక్టరు కనుమళ్ల సుబ్బరామయ్యగారు రూ. 200, శ్రీ గంగినేని లక్ష్మయ్య నాయుడుగారు రూ. 200 లు విరాళాలు ప్రకటించారు.

డాక్టరు కనుమళ్ళ సుబ్బరామయ్యగారు పాతవిద్యార్థి సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు.

. . .

2 వ తేది పుదయం నాయుడుగారు హౌసింబిల్డింగ్ సొసైటీవారు చేసిన 'అల్పాహార విందులో పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షుడు శ్రీ అల్లూర్ రెడ్డి మంత్రిగారికి ఒక నివేదిక సమర్పిస్తూ రెండు సంవత్సరాలుగా తమ సొసైటీకి ప్రభుత్వం అప్పు ఇవ్వనందువల్ల సొసైటీ పుత్సాహంగా పనిచేయలేకుండా వున్నదని చెప్తూ, ఈ విషయంలో సహాయపడవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తిచేశారు.

—నా. వి.

ఆత్మకూరు ఎన్నిక

లైబ్రెరీ అథారిటీ ఎన్నిక 30 తేది జరిగింది. సమితి ఉపాధ్యక్షుడు, పట్టభద్రుడైన శ్రీ దేవిరెడ్డి లక్ష్మినారాయణరెడ్డిగారి పేరును శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రతిపాదించగా, సమితి అధ్యక్షుడు శ్రీ వంగూరు వెంకటసుబ్బారెడ్డిగారు బలపరచారు. పోటీలేదు.

దీంతో జిల్లాలో లోకల్ లైబ్రెరీ అథారిటీ ఎన్నికాధ్యాయం పరిసమాప్తమైంది.

— —

ఈ వారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

వెళ్లారు. అప్పుడే పూహాగానాలు, ఊహాగానాలలో పొప్పందాన్ని ఇండియా మార్చుకోనున్నదా? సమితిలో దానికి సభ్యత్వ మివ్వాలని చూస్తున్నదా? చైనా పాకిస్తానులకు ఈ ప్రతిపాదన బాగనే వుంటుంది. ఇండియాను కొత్తచిక్కుల్లోపెట్ట దానికి మరింత అవకాశం వాటికి. హిమాలయా ప్రాంతంలో మరో 'పార్మోజా'-అనే పన్నాగంతో పాశ్చాత్యరాజ్యాలా ముందుకొస్తాయి. లోహియా చెప్పిన హిమాలయ రాజ్యాల ప్రతిపత్తి-విధానం బుజావుకు రాబోతున్నది! మనం త్వరలో ఎదుర్కోవలసిన గడ్డుపానవాలివి.

. . .

సికింద్రాబాద్ కేంద్రంగాఏర్పాటుకాబడే కొత్తరైల్వే మండలిలో గూడూరు-గుమ్మడిపూడి సెక్షనును చేర్చకుండానే రైల్వేబోర్డు పుత్తర్వులు జారీచేసింది. దీనికి మళ్ళీ కొత్తపుద్యమం లేవదీయాల్నా?

. . .

కలకత్తాలో ఆగడం విన్నారా? బి. ఎ. అసర్పు పరీక్షాపత్రాలు మరీ కఠినంగా వున్నాయని అసలు పరీక్షల్నే బహిష్కరించి పారేశారు విద్యార్థులు. కిటికీలు పగలగొట్టి నానాగలభాలుచేశారు. పరీక్షలు వాయిదావేశారు విశ్వవిద్యాలయాధికారులు. విపరీతంగా పరిణమిస్తున్నాయి పరిస్థితులు!

. . .

బెంగాల్లో పోటీ కాంగ్రెస్ పొకటి పుట్టుకొచ్చింది. అవిశ్వాసతీర్మానం పెట్టి తీసివేయబడిన బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ అజయకుమార్ ముఖర్జీ దీనికి నాయకత్వంవహించి 'తిరుగుబాటు కాంగ్రెస్' నొకదానిని సమీకరిస్తున్నారు.

ఒరిస్సాలోకూడా పోటీ కాంగ్రెస్ వెలసింది. హరేకృష్ణ మెహతాబ్‌వంటి వృద్ధ నాయకుల ఆశీర్వాదం వున్నట్లుంది దీనికి.

— —

విద్యుత్ యుగంలో కిరోసిన్ దీపాలు!



ఈ విద్యుత్ యుగంలో, నవనాగరికి సుసంపన్నమైన బుచ్చిప్రాంతంలో కిరోసిన్ గుడ్డిదీపాలకు ప్రారంభోత్సవం అంటే మీకు ఆశ్చర్యం కలుగవచ్చు. కాని బుచ్చిసమితి అధ్యక్షులు శ్రీ బొల్ల లక్ష్మినరసారెడ్డిగారు శేబాలకుచెందిన కొండూరుపాళెం హరిజనవాడ వీధిదీపాలకు మొన్న 27 తేది ప్రారంభోత్సవం జరిపారు. ఈరోజుల్లో విచిత్రమైన విషయమే ఇది! (ఫొటో: ఎతిరాజ్)



అన్ని కాలాల్లోనూ విరామమెరుగక జరుగుతున్న పని

వానవచ్చినా, ఎండవచ్చినా, రాత్రయినా, పగలయినా క్యామిలార్ తనపని చేస్తూనే వున్నాడు. ... మన క్యామిలార్ అంటే ... కాలంలో ... పనిచేస్తున్న 4½ లక్షలమందిలో ఒకడై వుండవచ్చు. అతను పోస్టుమాన్‌గా కాని, టెలిగ్రాఫ్ మాన్, లైన్ మాన్, రైల్వే మెయిల్ సర్వీసు సార్టర్, టెలిఫోన్ ఆపరేటర్, టెలిగ్రాఫిస్టు లేక గుమాస్తాగాకాని పనిచేస్తూ వుండవచ్చు.

భారత తంతి తపాలా శాఖ 97,000 పోస్టు ఆఫీసులు, 8,500 టెలిగ్రాఫ్ ఆఫీసులు, 2,500 టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు (దేశం మొత్తం మీద 8 లక్షలకు పైగా టెలిఫోనులున్నాయి) మున్నగు వాటిద్వారా దేశానికి సేవచేస్తుంది. ... రోజు సుమారు 180 లక్షల తపాలా వస్తువులు, ... 1.5 లక్షల టెలిగ్రాములు, 2 లక్షల ట్రంక్‌కాల్స్ నిర్వహించబడుతున్నాయి. ఇంకా అనేక విధాలుగాకూడా దేశానికి సేవచేస్తుంది.

రోజూ చేస్తున్నపనే అయినా, క్యామిలార్ తన పనిని బహు జాగ్రత్తగా చేస్తాడు. ... ఉపయోగించి పనిచేయ ... అలవాటయింది. అయితే, మీ సహకార సహృదయాలు ... అతను మరింత ... సేవచేయగలడు.

- మీకు ఇంకా బాగా సేవ చేయడానికి మాకు సహాయపడండి

తంతి తపాలా శాఖ

